కావలెను
పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్లు, మండల రిపోర్టర్లు కావలెను
ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక

కావలెను
పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్లు, మండల రిపోర్టర్లు కావలెను
ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :123 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, బుధవారం.26.03.2025 పేజీలు :8, వెల : రూ.4

## చిక్కరు.. దొరకరు! ఒక మర్డర్.. ఆరు మరణాలు

వివేకా మర్డర్ కేసులో దొరకని దోషులు
కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐకే ముచ్చెమటలు
కీలక సాక్షులంతా వరుస మరణాలు
డ్రామాను తలపిస్తున్న పొలిటికల్ కస్టడీ
ఆరేండ్లుగా వీడని వివేకా మర్డర్ మిస్టరీ
విచారణలో సిట్‌కు అంతుచిక్కడం లేదు
ఇప్పటికే ఆరుగురు సాక్షులు దుర్మరణం
కీలక సాక్షి మరణం కూడా అనుమానాస్పదమే
ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటున్న అప్రూవర్
న్యాయం కోసం పోరాడితే కేసులతో వేధింపులు
వివేకా కూతురి ఒంటరి పోరాటం ఇంకెన్నాళ్లో?
తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన సునీతా



అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ రాజకీయ చరిత్రలోనే అత్యంత సంచలనం సృష్టించిన మాజీ ఎంపీ వివేకా హత్య జరిగి ఆరేళ్లు గడిచినా దర్యాప్తులో అతీగతీలేదు. దేశంలోనే అత్యుత్తమ దర్యాప్తు సంస్థ సీబీఐ సైతం ఇప్పటికీ అసలు కుట్రధారులు, సూత్రధారులను నిర్ధారించడంలో మీనమేషాలు లెక్కిస్తోంది. ఇప్పటికీ నాంపల్లి సీబీఐ కోర్టులో కేసు విచారణ ప్రారంభమే కాలేదు. ఈ కేసులో నిందితులు బెయిల్‌పై బయట తిరుగుతుండగా, తండ్రిని చంపిన కిరాతకులను శిక్షించాలని వివేకా కూతురు సునీత ఒంటరి పోరాటం చేస్తున్నారు. కీలక సాక్షులు మాత్రం ఒక్కొక్కరుగా అనుమానాస్పదస్థితిలో మృతి చెందుతున్నారు.

తొలుత గుండెపోటని ప్రచారం

వివేకానందరెడ్డి 2019 మార్చి 14వ తేదీన చాపాడు మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని పులివెందులలోని తన ఇంటికి చేరుకున్నారు. మార్చి 15వ తేదీ తెల్లవారుజాము 5.30కి వివేకా ఇంటికి చేరుకున్న అతని పర్సనల్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి ఎంత ప్రయత్నించినా తలుపులు తెరవకపోవడంతో 6 గంటలకు వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మకు ఫోన్ చేశాడు. ఉదయం 6.30 గంటలకు వెనుక డోర్ తెరచి ఇంట్లోకి వెళ్లి చూడగా రక్తపు మడుగులో వివేకా మృతదేహం కనిపించింది. ఆపైన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని తరలించారు. కుమార్తె డాక్టర్ సునీత కోరిక మేరకు ఆమె వచ్చేవరకూ ఆగి సాయంత్రం 4 గంటలకు డాక్టర్లు, రిమ్స్ వైద్య నిపుణులు పోస్టుమార్టం నిర్వహించారు.

గుండెపోటు మరణమని ప్రచారం..

వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయాడని తొలుత ప్రచారం జరిగింది. కానీచ ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు ఇది సహజ మరణం కాదనీ, హత్యగా నిర్ధారించారు. 15వ తేదీ సాయంత్రం నిర్వహించిన పోస్టుమార్టంలో వివేకానంద రెడ్డి మృతదేహం మీద 7 కత్తిపోట్లు ఉన్నాయనీ, మెడ మీద, వెనుక, చేతి మీద, తొడ మీద బలమైన గాయాలున్నాయనీ తేలింది. ఆ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తునకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుచేసింది. వివేకా హత్యపై సీబీఐ విచారణ జరపాలని తెలంగాణ హైకోర్టులో అప్పటి వైసీపీ నేత పిటిషన్ వేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వివేకా హత్య కేసు తేల్చేందుకు పోలీసుల ఆధ్వర్యంలో మూడు సిట్‌లు ఏర్పాటు చేసినా కేసులో ఎలాంటి పురోగతి లేదు.

రంగంలోకి కేంద్ర దర్యాప్తు సంస్థ..

వివేకా కుమార్తె సీబీఐ విచారణ కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఏపీ సిట్ దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో తన పిటిషన్‌ను జగన్ మోహన్ రెడ్డి ఉపసంహరించుకున్నారు. ఇక సునీత పిటిషన్‌ను పరిగణలోకి తీసుకుని హైకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. రంగంలోకి దిగిన కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) వాచ్‌మన్ రంగన్న వాంగ్మూలంతో ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్‌రెడ్డి, దస్తగిరిని నిందితులుగా గుర్తించింది. వీరందరినీ అరెస్ట్ చేయగా దస్తగిరి అప్రూవర్‌గా మారాడు. ఆయన ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ కేసులో అసలు కుట్రధారులు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేసింది.

నిందితుడిగా ఎంపీ అవినాష్‌రెడ్డి..

కడప ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డిని కేసులో నిందితుడిగా చేర్చి అరెస్ట్ చేయడానికి యత్నించగా అప్పటి ప్రభుత్వం నుంచి అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. ప్రస్తుతానికి ఎర్రగంగిరెడ్డి మినహా మిగిలిన నిందితులంతా బెయిల్‌పై బయటకు వచ్చారు. తండ్రి హత్యపై న్యాయపోరాటం చేస్తున్న సునీతపైనా, సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పైనా వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కేసులు పెట్టడం విశేషం. అవి తప్పుడు కేసులని పులివెందుల పోలీసులు మార్చి 13వ తేదీన జమ్మలమడుగు కోర్టులో ఫైనల్ చార్జిషీట్ దాఖలు చేశారు.

ఆరుగురు సాక్షులు అంతర్ధానం

ఆరేళ్లుగా కేసు నత్తనడకన సాగుతున్న తరుణంలో ఆరుగురు కీలక సాక్షులు అనుమానాస్పద రీతిలో మృతిచెందారు. నిందితులను కళ్లారా చూసిన ప్రత్యక్షసాక్షి రంగన్న మృతి సైతం అనుమానాస్పదం కావటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం ఆరుగురు సాక్షుల మరణాల వెనక నిజాలు వెలికితీసేందుకు వైఎస్సార్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేసి విచారణ చేస్తున్నారు. కాగా, వివేకా కూతురు సునీతారెడ్డి ఈ మధ్యనే మళ్లీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. సీబీఐ కోర్టులో త్వరగా విచారణ జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## టిడిపి, జనసేన నేతలకు గవర్నర్ ఛాన్స్

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : కేంద్ర ప్రభుత్వం త్వరలోనే గవర్నర్ పోస్టులను ప్రకటించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఐదు రాష్ట్రాల గవర్నర్‌లను మార్చనున్నట్టు తెలుస్తోంది. వీటిలో కర్ణాటక, తమిళనాడు, ఏపీ, ఒడిశా, ఢిల్లీ పేర్లు జోరుగా వినిపిస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో గవర్నర్ల పదవీ కాలం పూర్తి కావడం ఒక కారణమైతే కేంద్రంలోని కూటమి సర్కారుకు భాగస్వామ్య పార్టీలుగా ఉన్న జేడీయూ(నితీష్‌కుమార్), టీడీపీ(చంద్రబాబు), జనసేన(పవన్ కల్యాణ్)లనుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నాయి.

దీంతో కొందరికి కాలం తీరకుండానే పక్కన పెట్టాలని కేంద్రం నిర్ణయించినట్టు జాతీయ మీడియాలో కథ నాలు వస్తున్నాయి. దీనిని బట్టి.. ఉత్తరాది రాష్ట్రాలైన ఢిల్లీకి ఏపీకి చెందిన నాయకులకు అవకాశం ఉంది. అదేవిధంగా ఒడిశాకు కూడా.. ఒక అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఇక, తమిళనాడుకు చెందిన మాజీ గవర్నర్ తమిళిసైని తిరిగి.. తెలంగాణకు కేటాయించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోందని జాతీయ మీడియా పేర్కొంది. గత ఏడాది జరిగిన ఎన్నికలకు ముందు ఆమెను తప్పించిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలోనే ఆమెకు ఎంపీటికెట్ ఇచ్చారు. అయితే ఆమె ఓటమి తర్వాత.. ఇప్పుడు మరోసారి గవ ర్నర్ పదవిని ఇవ్వాలని కేంద్రం భావిస్తోంది. మొత్తంగా ఐదు స్థానాలను భర్తీ చేయాలని నిర్ణయించుకున్న దరిమిలా..(మరో రెండు అదనంగానే ఖాళీ చేస్తారని సమాచారం).. కూటమి పార్టీలకు ఖచ్చితంగా గవర్నర్ గిరీ దక్కడం ఖాయమని సమాచారం. దీనిలో టీడీపీకి ఒకటి లేదా.. రెండు సీట్లు, జనసేనకు ఒక సీటు దక్కుతుందని అంటున్నారు.

టీడీపీ జాబితాకు వచ్చే సరికి.. యనమల రామకృష్ణుడు ఈ జాబితాలో ముందున్నారు. అయితే.. పార్టీలో ఆయనకు కొంత వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో విజయనగరం జిల్లాకు చెందిన పూసపాటి అశోక్ గజపతి రాజు పేరు పరిశీలనలో ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రెండు సీట్లు దక్కితే.. అప్పుడు ఇద్దరికీ అవకాశం ఉంటుందని.. ఒకటే కనుక దక్కితే.. పూసపాటికి ఖాయమన్న చర్చ నడుస్తోంది.

ఇక, జనసేనకు ఒక గవర్నర్ పదవి ఖాయమని గట్టిగా వినిపిస్తున్నమాట. బీజేపీ వాయిస్‌ను వినిపిస్తున్న పవన్‌ను మరింత ప్రోత్సహించే క్రమంలో కీలకమైన గవర్నర్ పదవిని అప్పగించడం ద్వారా.. కేంద్రం అడుగులు వేయాలని భావిస్తోంది. ఈక్రమంలో తమిళనాడుకు.. జనసేన నాయకుడిని నియమించే అవకాశం ఉందని సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ - మార్చి 31లోగా చెల్లించే వారికే ఈ ఆఫర్

అమరావతి, పలనాడు జ్యోతి : పురపాలికల్లో ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసేందుకు ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చింది. ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీని 50 శాతం మేర మాఫీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. భవనాలు, ఖాళీ స్థలాలపై ప్రస్తుత సంవత్సరం చెల్లించాల్సిన మొత్తంతో పాటు పాత బకాయిలపై వడ్డీ మాఫీకి నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వన్ టైమ్ మెజర్ కింద మాత్రమే ఈ వడ్డీ మాఫీ వర్తిస్తుందని స్పష్టం చేసింది. 2025 మార్చి 31లోగా చెల్లించే బకాయిలకు మాత్రమే 50 శాతం వడ్డీ మాఫీ ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వచ్చే నెల మూడో తేదిన మంత్రి వర్గ విస్తరణ ?

హైదరాబాద్, పలనాడు జ్యోతి : తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో కొత్తగా . నలుగురు కొత్త మంత్రులకు రేవంత్ రెడ్డి తన మంత్రి వర్గంలో అవకాశం కల్పించనున్నారు.. ఇక ఈ కొత్త మంత్రులు ఏప్రిల్ 3న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం .. ఇది ఇలా ఉంటే ఇక నలుగురు మంత్రుల్లో ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు దక్కవచ్చని అంటున్నారు. రెడ్డి సామాజిక వర్గంలో రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఎస్సీలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి బీసీ సామాజిక వర్గంలో ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్‌లకు చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. ఒక వేళ మరో స్థానం భర్తీ చేయాలనుకుంటే మైనారిటీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అమీర్



అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది.. అప్పుడు ఆది శ్రీనివాస్, వాకిటి శ్రీహరిలో ఒకరికే అవకాశం దక్కవచ్చు.. భవిష్యత్ లో మరో ఇద్దరితో మంత్రి వర్గాన్ని విస్తరించనున్నారు.

## గురువు మృతిపై పవన్ కళ్యాణ్ విచారం

అమరావతి, పలనాడు జ్యోతి : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనకు కరాటే బ్లాక్‌బెల్ట్‌లో శిక్షణ ఇచ్చిన గురువు షిహాన్ హుసైని మృతిపై స్పందించారు. ఆయన మరణవార్త తననెంతో బాధించిందన్నారు పవన్ కల్యాణ్. ఈసందర్భంగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలంటూ పోస్ట్ పెట్టారు. షిహాన్ హుసైని తుదిశ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యాను. ఆయన వద్ద కరాటేలో శిక్షణ పొందాను. ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్నారని నాలుగు రోజుల క్రితమే తెలుసుకున్నాను అన్నారు.

కఠినమైన నిబంధనలతో కరాటే నేర్పారు

ఈనెల 29న ఆయన్ని పరామర్శించడానికి చెన్నై వెళ్లాలనుకున్నా. కానీ, ఈలోపు ఈ దుర్వార్త వినాల్సి వస్తుందనుకోలేదు. కఠినమైన నిబంధనలతో కరాటే నేర్పారు. ఆయన చెప్పినవన్నీ కచ్చితంగా పాటించేవాడిని. మొదట ఆయన నాకు కరాటే నేర్పేందుకు అంగీకరించలేదు. ప్రస్తుతం శిక్షణ ఇవ్వడం లేదు.. కుదరదు అన్నారు. ఎంతో



బతిమాలితే అంగీకరించారు. తెల్లవారుజామున వెళ్లి సాయంత్రం వరకూ అక్కడే ఉండేవాడిని. తమ్ముడు సినిమాలో సన్నివేశాలకు ఆ శిక్షణే ఉపయోగపడింది. షిహాన్ హుసైని కరాటేలో సుమారు 3 వేల మందికి శిక్షణ ఇచ్చారు. తమిళనాడులో ఆర్చరీ క్రీడకు ప్రాచుర్యం కల్పించేందుకు కృషి చేశారు.

స్ఫూర్తినిచ్చేలా ఎన్నో ప్రసంగాలు

ఆ రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్‌లో ముఖ్య బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. స్ఫూర్తినిచ్చేలా ఎన్నో ప్రసంగాలు చేశారు. మరణానంతరం తన దేహాన్ని మెడికల్ కాలేజీకి అందజేయాలని ప్రకటించడం ఆయన గొప్ప ఆలోచనా విధానానికి నిదర్శనం అంటూ షిహాన్ హుసైని కుటుంబానికి పవన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. షిహాన్ హుసైని 1986లో విడుదలైన పున్నగై మన్నన్ చిత్రం ద్వారా తమిళ చిత్రసీమకు పరిచయమయ్యారు. పలు చిత్రాల్లో నటించిన ఆయనకు విజయ్ హీరోగా నటించిన బద్రి సినిమా గుర్తింపునిచ్చింది.

## కలెక్టర్ల సమావేశంలో తల్లికి వందనంపై కీలక ప్రకటన!

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్‌లో కలెక్టర్ల సమావేశం ఈ రోజు అమరావతి సచివాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లను ఉద్దేశించి ముఖ్యమైన సందేశాన్ని ఇచ్చారు. అధికారులు ప్రజలకు ఆమోదయోగ్యంగా పనిచేయాలని, దర్పం ప్రదర్శించకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రభుత్వ పాలనను మెరుగుపరచాలని సూచించారు.

తల్లికి వందనం పథకం

మే నెలలో "తల్లికి వందనం" పథకం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి తల్లి ఉన్న పిల్లల సంఖ్యకు అనుగుణంగా ఒక్కొక్కరికి రూ. 15,000 ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

అడ్మినిస్ట్రేషన్‌లో కీలక మార్పులు

చెత్త పన్ను రద్దు చేసి ప్రజల భారం తగ్గించామని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో మెగా డిఎస్ సి ప్రకటన చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. డిఎస్ సి నియామకాలను పకడ్బంధిగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు. ఎబిసిడిఈ విధానం అమలు చేయాలని నిర్ణయించామని చెప్పారు.

ఇతర పథకాలు

బీసీల ఆర్థికాభివృద్ధికి గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10% రిజర్వేషన్ అమలు చేశామని తెలిపారు. చేనేతలకు జీఎస్టీ రద్దు చేసి వారికి మేలు చేశామని చెప్పారు. సంక్షేమ పథకాలు బిచ్చగాలకు దానం చేసినట్లు కాదని, చివరి లబ్దిదారునికి కూడా సంక్షేమం అమలు జరగాలని చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు.



స్టీల్ ప్లాంట్

ప్రజలకు హామీ ఇచ్చినట్లుగా రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు లేకుంటే పేదరిక నిర్మూలన సాధ్యపడదని, అందుకే సంక్షేమాన్ని అభివృద్ధితో కలిపి అమలు చేస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ పాలనలో పింఛను రూ.400 నుంచి రూ.4000 వరకు పెంచామని, ఇది దేశంలో ఎక్కడా లేదనివెల్లడించారు. 204 అన్న క్యాంటిన్లు ప్రారంభించి పేదలకు అన్నదానం అందించామని తెలిపారు. దీపం పథకం కింద ఆడబిడ్డలకు ఒక సిలిండర్ ఉచితంగా ఇచ్చామని చెప్పారు. అమరావతి రాజధాని నిర్మాణానికి 29,000 మంది రైతులు 34,000 ఎకరాలు ఇచ్చారని గుర్తు చేశారు. విశాఖ లేదా అనకాపల్లిలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరిగితే, అదే తరహాలో ల్యాండ్ పూలింగ్ మోడల్‌అనుసరించాలన్నారు. జాతీయ రహదారుల పనులకు రూ. 55,000 కోట్లు, రైల్వే ప్రాజెక్ట్‌లకు రూ. 75,000 కోట్లు ఖర్చవుతున్నాయని చెప్పారు. ఇవి కేంద్ర ప్రాజెక్టులు అని, రాష్ట్రానికి సంబంధం లేదని భావించవద్దని కలెక్టర్లకు స్పష్టంగా చెప్పారు. తలసరి ఆదాయం రూ.55 లక్షలు చేరుకోవాలని లక్ష్యం: 2047 నాటికి రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ నిలవాలని, రాష్ట్ర తలసరి ఆదాయం 55 లక్షలు చేరుకోవడమే లక్ష్యమన్నారు. సగటు జీవిత కాలం 85 ఏళ్లకు పెంచడం, సంపూర్ణ అక్షరాస్యత, 60 శాతం పట్టణీకరణ, 2శాతానికి నిరుద్యోగితను తగ్గించడం లక్ష్యమన్నారు. 39.12 లక్షల కోట్ల ఎగుమతులు సాధించడం లక్ష్యాలుగా పేర్కొన్నారు. 1,100 మంది ఉద్యోగులతో విజన్ యాక్షన్‌ప్లాన్: 2029 నాటికి తలసరి ఆదాయం రూ.5.42 లక్షలకు చేరుకోవాలని లక్ష్యంగా నిర్ణయించారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, మున్సిపాలిటీ, సచివాలయం స్థాయిలో విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించారు. విజన్ అమలుకు 1100 మంది ఉద్యోగులతో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్స్, రంగాల వారీగా జీఎస్‌డీపీతో వివిధ శాఖల మ్యాపింగ్ చేయనున్నారు. 2025-2026కు 17శాతం పైగా జీఎస్‌డీపీ వృద్ధి లక్ష్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక


# ఫ్రీ గ్యాస్ సిలిండర్ కావాలా? - ఈ నెలాఖరు వరకే గడువు

అమరావతి, పలనాడు జ్యోతి : దీపం-2 పథకంలో భాగంగా మొదటి ఫ్రీ గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉంది. ఇప్పటి వరకూ ఉచిత గ్యాస్ సిలిండర్ పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఇప్పటికే ప్రకటించారు. ఏడాదికి 3 సిలిండర్లను ఉచితంగా ఇచ్చే ఈ స్కీమ్ను గతేడాది చివరిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించింది. ఏప్రిల్ నుంచి జుల్కై, ఆగస్టు నుంచి నవంబరు, డిసెంబరు నుంచి మార్చి మధ్యలో, అంటే నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఫ్రీ గ్యాస్ సిలిండర్లు పొందవచ్చు.

ఇలా పొందొచ్చు: రేషన్‌కార్డు ఉన్న గ్యాస్ వినియోగదారులంతా ఫ్రీ గ్యాస్ సిలిండర్ పొందేందుకు అర్హత ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. గ్యాస్ కనెక్షన్‌కు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నెంబర్ లింక్ అయ్యాయో లేదో చూసుకోవాలి. బ్యాంకు అకౌంట్ యాక్టివ్లో లేకుంటే వెంటనే పునరుద్ధరించుకోవాలి.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ స్కీమ్ ప్రారంభం నుంచి అధికార యంత్రాంగం మండలాల వారీగా లబ్ధిదారులను చాలా వరకు అప్రమత్తం చేయడంతో ఎక్కువ శాతం మంది ఇప్పటికే లబ్ధి పొందారు. ఫ్రీ గ్యాస్ సిలిండర్ తీసుకున్న వారికి నిర్ణీత వ్యవధిలో సొమ్ము వారి బ్యాంక్ అకౌంట్లో జమ అవుతుంది. పలువురికి సాంకేతిక కారణాలతో డబ్బులు అకౌంట్లో పడలేదని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు తొలి ఫ్రీ గ్యాస్ సిలిండరు పొందని వారు ఉంటే వెంటనే బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

గతేడాని దీపావళి పండుగ సందర్భంగా ఏపీ ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల (దీపం-2) పథకాన్ని ప్రారంభించింది. దీనికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది.




ఫ్రీ గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే అధిక సంఖ్యలో లబ్ధిదారులు సిలిండర్లు బుక్ చేసుకున్నారు. గ్యాస్ తీసుకున్న అనంతరం వారి అకౌంట్లలో 48 గంటల్లోపే డబ్బులు జమ చేశారు.

ఏపీలో దీపం 2 కింద ప్రారంభమైన ఫ్రీ గ్యాస్ సిలిండర్ పథకానికి తొలుత రాష్ట్రంలోని మొత్తం రేషన్ కార్డులతో పోలిస్తే అర్హుల సంఖ్య తక్కువగా ఉండేది. ఆంధ్రప్రదేశ్లో 1.54 కోట్ల గృహ వినియోగ వంటగ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. గతేడాది నవంబర్ లెక్కల ప్రకారం 1.08 కోట్ల కనెక్షన్లు ఉచిత సిలిండర్‌కు అర్హత పొందాయి. కొంతమంది ఆధార్, రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్ అనుసంధానం లేకపోవడం వలన లబ్ధిదారుల సంఖ్య అప్పట్లో తగ్గింది. ప్రస్తుతం ఆ సంఖ్య పెరిగి ఉండొచ్చు.

# ఫిర్యాదులు సున్నాగా మారినప్పుడే ప్రభుత్వ శాఖలు పనిచేసినట్లు: సీఎం చంద్రబాబు

అమరావతి, పలనాడు జ్యోతి : ఫిర్యాదుల సంఖ్య సున్నాగా మారినప్పుడే ప్రభుత్వ శాఖలు, విభాగాలు సమర్ధంగా పనిచేసినట్లని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ అంశంపై కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. జూన్ 15వ తేదీ నుంచి ఈ నెల 19వ తేదీ వరకు రాష్ట్రంలో మొత్తం 8 లక్షల 26 వేల ఫిర్యాదులకు గానూ ఇప్పటి వరకు 7 లక్షల 22 వేల ఫిర్యాదులు పరిష్కరించారని అన్నారు. ఫిర్యాదులను శాశ్వతంగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. అదే విధంగా ఎక్కువ ఫిర్యాదులు వచ్చే శాఖలు మరింత దృష్టి పెట్టాల అన్నారు. గ్రీవియెన్స్ రెడ్రెసల్?కు సంబంధించి ఎక్సటర్నల్ ఆడిట్ చేయాల్సిందిగా సీఎం




చంద్రబాబు సూచించారు. వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి గ్రీవియెన్స్ ఫిర్యాదులు కనిష్ట స్థాయికి తగ్గాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై ప్రజెంటేషన్ ఇచ్చిన సీఎస్ విజయానంద్ రాష్ట్రంలో మొత్తం 8 లక్షల 26 వేల ఫిర్యాదులు వచ్చాయని సీఎంకు తెలిపారు. ఇందులో 5 లక్షల 72 వేల ఫిర్యాదుల ఆడిట్ ప్రక్రియను కూడా పూర్తి చేసినట్టు వివరించారు. ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 2,59,642 రీ సర్వేకు సంబంధించిన అంశాలు, 2,34,944 రెవెన్యూ సదస్సులు ద్వారా వచ్చాయని మిగతా 1,9,494 ఫిర్యాదులు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం ద్వారా వచ్చినట్టు విజయానంద్ తెలిపారు.

# వాటి ధరలు ఎప్పుడు తగ్గిస్తారు.. కూటమి సర్కార్‌కు షర్మిల ప్రశ్న

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి స్పందించారు. పక్కనున్న రాష్ట్రాల్లో కంటే రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. కూటమిని గెలిపిస్తే ఇంధనంపై పన్ను తగ్గిస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పుడు దానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈరోజు పెట్రోల్ ధర రూ. 109.60 పైసలు, డీజిల్ ధర రూ 97.47 పైసలుగా ఉందన్నారు. పక్కనున్న తమిళనాడు రాష్ట్రంలో లీటరు పెట్రోల్ ధర రూ.100.86 పైసలు, డీజిల్ ధర రూ.92.39పైసలని తెలిపారు. అంటే తమిళనాడుతో పోల్చితే మన దగ్గర పెట్రోల్ మీద 9 రూపాయలు, డీజిల్ మీద 5 రూపాయలు ఎక్కువ ఉందన్నారు. అలాగే కర్ణాటకలో లీటరు పెట్రోల్ ధర రూ.102.90పైసలు, డీజిల్ ధర రూ.88.99పైసలు ఉందని.. కర్ణాటకతో పోల్చితే ఏపీలో పెట్రోల్ మీద లీటరుకు 7 రూపాయలు, డీజిల్ మీద 9 రూపాయలు ఎక్కువగా ఉందని చెప్పారు. ఇంతే కాకుండా పక్కనున్న తెలంగాణలో లీటరు పెట్రోల్ ధర. రూ 107.46పైసలు, డీజిల్ ధర రూ. 95.70పైసలుగా ఉందని అన్నారు. అంటే తెలంగాణతో పోల్చినా ఏపీలో లీటరు మీద 3 రూపాయలు అదనంగా ఉందని చెప్పుకొచ్చారు. పన్నులు ఘనం.. అభివృద్ధి శూన్యం ఇది రాష్ట్ర పరిస్థితి అంటూ విమర్శలు గుప్పించారు. పెట్రోల్, డీజిల్ మీద పన్నులు తగ్గింపుపై టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారపక్షంలో మరో మాట అని ఫైర్ అయ్యారు. గత 10 ఏళ్లుగా రెండు పార్టీల ప్రభుత్వాలు చేసింది దారి దోపిడీ తప్పా మరొకటి కాదన్నారు. వ్యాట్ పేరుతో ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రజలపై పన్ను పోటు విధించారన్నారు. దేశంలోనే అత్యధిక పన్నులు వేసిన రాష్ట్రంగా ముందువరసలో పెట్టి.. రాష్ట్ర ప్రజానీకాన్ని లూటీ చేశారని ఆరోపించారు. బాబు మొదటి 5 ఏళ్ల పాలనలో సుమారు రూ.20వేల కోట్ల మేర అదనపు పన్నులు వసూళ్లు చేస్తే.. నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ బాదుడే బాదుడు అంటూ ఎద్దేవా చేశారు. తీరా అధికారం



ఇస్తే ఆయనే బాదుడుకి బ్రాండ్ అంబాసిడర్ అయ్యారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 5ఏళ్లలో రూ.25 వేల కోట్ల మేర ఇంధనం మీద అదనపు పన్నులు వసూలు చేశారన్నారు. ఇద్దరు కలిసి 10 ఏళ్లలో ప్రజల నుంచి రూ.50 వేల కోట్లు బాదేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాడు ప్రతిపక్షంలో ఉండగా పెట్రోల్, డీజిల్ ధరలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారని గుర్తుచేశారు. లీటరుకు 17 రూపాయలు తగ్గించాలని డిమాండ్ చేశారన్నారు. కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఇంధనం ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు మీరు అధికారంలో ఉన్నారని... ఇచ్చిన హామీ ప్రకారం ఎప్పటి నుంచి ధరలు తగ్గిస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 17 రూపాయలు ధర తగ్గించి ఇచ్చిన హామీ వెంటనే నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల వ్యాఖ్యలు చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి (మార్చ్ 25)పలనాడు జ్యోతి: రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీ,మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో నిర్వహించిన దవాత్-ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్ధనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని గౌరవ పచ్చడి చైర్మన్ గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, శ్రీనివాస్ చౌదరి,తిరుపతి, ఖాదర్ ,కరీం, ముస్లిం సోదరులు , ఖాసీం, లియాకత్, ,అబ్దుల్ మోయిజ్, మీర్,మహమ్మద్,కరీం,అజిమ్ ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిస్కోతో ఒప్పందానికి ఇప్పాల రవీంద్రారెడ్డి - లోకేశ్ సహా టీడీపీ నేతల ఆగ్రహం

అమరావతి, పలనాడు జ్యోతి : సోషల్ మీడియాలో చంద్రబాబు, లోకేశ్ ఇతర తెలుగుదేశం నేతలపై పోస్టులు పెట్టిన ఇప్పాల రవీంద్రారెడ్డి మంత్రి నారా లోకేశ్ను కలవడంపై సోషల్ మీడియాలో రచ్చ జరుగుతోంది. సిస్కోతో మంగళవారం ఉదయం ఏపీ ప్రభుత్వం చేసిన ఎంఓయు సందర్భంగా సిస్కో టెరిటరీ అకౌంట్ మేనేజర్గా ఇప్పాల రవీంద్రారెడ్డి హాజరు అయ్యారు. ఎంఓయూ మొత్తాన్ని రవీంద్రారెడ్డి కోఆర్డినేట్ చేసిన వైనం తెలుసుకొన్న తెలుగుదేశం నేతలు కంగుతిన్నారు. రవీంద్రారెడ్డి హాజరుపై ఆ తరువాత టీడీపీ నేతలు సోషల్ మీడియాలో విరుచుకుపడ్డారు. గతంలో రవీంద్రారెడ్డి పెట్టిన అసభ్యకర పోస్టులను కూడా తెలుగుదేశం నేతలు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ చేస్తున్నారు. ఇతన్ని లోకేశ్ను కలిసేందుకు ఎలా రానిచ్చారని నిలదీస్తున్నారు. ఈ విషయం తెలుసుకొని సీరియస్ అయిన లోకేశ్, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. లోకేశ్ ఓఎస్డీ సిస్కోకు ఘాటుగా లేఖ చేశారు. సోషల్ మీడియాలో ఇప్పాల రవీంద్రారెడ్డి తమ పార్టీ న్యాయకత్వం, నేతలపై పెట్టిన పోస్టులను గురించి లేఖలో ప్రస్తావించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సిస్కో చేపట్టే ప్రాజెక్టు వ్యవహారంలో ఇప్పాల రవీంద్రారెడ్డిని పక్కన పెట్టాలని కోరారు. తాము రాసిన మెయిల్పై వెంటనే సమాధానం ఇవ్వాలని స్పష్టం చేశారు.

సిస్కోతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం: కాగా రాష్ట్రంలోని ఉన్నత, వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటీ సంస్థ సిస్కోతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. మంత్రి లోకేశ్



సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను సిస్కో అందిందనుంది. ఈ ఒప్పందం ద్వారా 50,000 మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ ఇస్తుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ఈ ఒప్పందం చేసుకుంది.

# అమెరికా, రష్యా ప్రతినిధుల మధ్య ముగిసిన భేటీ

రియాద్ : పలనాడు జ్యోతి: ఉక్రెయిన్‌లో పరిమిత కాల్పుల విరమణపై రష్యా, అమెరికా ప్రతినిధుల మధ్య చర్చలు ముగిశాయి. సౌదీ అరేబియాలో 12 గంటల పాటు జరిగిన చర్చల తర్వాత ముగిసిందని రష్యా మీడియా తెలిపింది. నల్ల సముద్రంలో షిప్పింగ్ భద్రతపై దృష్టి సారించాయని, ఈ అంశంపై కొత్త ఒప్పందం సాధ్యమేననిరష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ తెలిపారు. చర్చలు ముగిసిన అనంతరం మంగళవారం సెర్గీ లావోస్ ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ కొత్త ఒప్పందం కఠినమైన షరతులను కలిగి ఉండాలని అన్నారు. ఆయుధాల సరఫరా కోసం ఖాళీ ఓడలను వినియోగించకుండా రష్యా తనిఖీ చేపట్టాలనుకుంటుందని అన్నారు. రష్యా నుండి ధాన్యం, ఎరువుల ఎగుమతికి వివిధ అడ్డంకులు గతంలో తీవ్రమైన సమస్యగా ఉన్నాయని కూడా సెర్గీ వెల్లడించారు.

ఉక్రెయిన్ చర్చల బృందం అమెరికా ప్రతినిధులతో భేటీ అయ్యేందుకు మరో రోజు రియాద్‌లోనే ఉండనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రెండవ



సమావేశం జరిగే అవకాశం ఉందని, చర్చల్లో పురోగతి సాధించవచ్చని పేర్కొన్నాయి. 12 గంటలకు పైగా చర్చల తర్వాత అమెరికా ప్రతినిధులతో భేటీ ముగిసిందని, త్వరలో సంయుక్త ప్రకటన వెలువడనుందని రష్యా ప్రభుత్వ మీడియా టిఎఎస్ఎస్ పేర్కొంది.

తాజాగా దాడులు జరిగినట్లు ఇరు దేశాలు నివేదించినట్లు రష్యా మీడియా పేర్కొంది. రియాద్‌లోని ఒక హొటల్‌లో చర్చలు జరుగుతుండగా, ఈశాన్య ఉక్రెయిన్‌లోని సుమీపై సోమవారం జరిగిన క్షిపణి దాడుల్లో 17 మంది పిల్లలు సహా సుమారు 90 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. నివాస ప్రాంతంపై జరిగిన దాడిలో అపార్ట్‌మెంట్లు,. విద్యా భవనాలు దెబ్బతిన్నాయని ప్రాంతీయ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. ఆస్పత్రి కూడా ప్రభావితమైనట్లు నగర తాత్కాలిక మేయర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని ప్రత్యేక సైనిక ఆపరేషన్ జోన్‌లో ఒక కారు పై దాడి జరిగిందని, ఈ ఘటనలో ఇద్దరు జర్నలిస్టులు సహా డ్రైవర్ మరణించినట్లు రష్యా ప్రకటించింది.

# పెన్షన్ల పంపిణీలో అక్రమాలకు చెక్ - ఎల్1 స్కానర్లతో పింఛన్ భద్రం -

అమరావతి, పలనాడు జ్యోతి : రాష్ట్రంలో సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు, ఇబ్బందులు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందుకు సంబంధించి ఆధునికీకరించిన ఎల్-1 స్కానర్లను(వేలిముద్ర పరికరాలు) గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి అందిస్తోంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో తమ వద్దనున్న వేలిముద్రల పరికరాలు పాడైతే మరొకరి దగ్గరకు వాలంటీర్లు వెళ్లి తీసుకునేవారు. ప్రస్తుతం ఇచ్చిన పరికరం పనిచేయకపోయినా వెంటనే కొత్తది అందించేలా అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే వీటిని ఆయా గ్రామ సచివాలయాల సిబ్బందికి ఒకటి చొప్పున అందజేశారు. వచ్చే నెల 1 నుంచి వీటి సాయంతో సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేయనున్నారు.

అక్రమాలకు ఉండదు ఆస్కారం: పింఛన్లకు సంబంధించి వేలిముద్రలు పడని లబ్ధిదారులకు ప్రస్తుతం ఎల్‌జీరో ఆర్టీ అనే పరికరాలతోనే పంపిణీ చేస్తున్నారు. ఇవి పూర్తిస్థాయిలో ఫలితాలను ఇవ్వలేదు. వేలిముద్రలు వేస్తున్నా ఇబ్బందులు వచ్చేవి. దీనికితోడు కొన్ని రాష్ట్రాల్లో నకిలీ వేలిముద్రలు రూపొందించి పింఛన్లను పక్కదోవ పట్టిస్తున్నారన్న ఫిర్యాదులు యూఐడీఏఐ కు చేరాయి. అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఆధునిక ఎల్-1 ఆర్డీ పరికరాలను కొనుగోలు చేయాలని కేంద్రం ఆయా రాష్ట్రాలకు సూచించింది. దీంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని సచివాలయాలకు వీటిని అందజేసింది.




ఆధార్ సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానం: తాజాగా అందజేసిన ఎల్-1 ఆర్డీ పరికరాలు యూఐడీఏఐ ఆధార్ సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానించారు. ఈ స్కానర్ ఆప్టికల్ టెక్నాలజీపై ఆధారపడి పని చేస్తుంది. దీంతో ఈ స్కానర్‌పై గీతలు పడినా నీటి తేమ ఉన్నా వేలిముద్రలను నాణ్యతగా స్కాన్ చేస్తుంది. ఇప్పటి వరకు వాడుకలో ఉన్న పాతవి ఇకపై పనిచేయవని ఆ సంస్థ స్పష్టం చేయడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని సచివాలయాలకు వీటిని పంపిణీ చేసే బాధ్యతలను ఎంపీడీవోలు తీసుకున్నారు.

# వల్లభనేని వంశీ ఏప్రిల్ 8 వరకు రిమాండ్




పలనాడు జ్యోతి: గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ మోహన్‌కు మరోసారి షాక్ తగిలింది. వంశీకి రిమాండ్‌ను ఏప్రిల్ 8వ తేదీ వరకు విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు పొడిగించింది. సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఈరోజు వల్లభనేని వంశీ రిమాండ్ ముగియడంతో.. ఆయన్ని కోర్టులో హాజరుపరిచారు జైలు అధికారులు. ఈ కేసులో ఏ-1గా ఉన్న వల్లభనేని వంశీతో పాటు.. ఏ-4 గంటా వీర్రాజు.. ఏ-7 ఎలినేని వెంకట శివరామ కృష్ణ ప్రసాద్. ఏ -8 నిమ్మల లక్ష్మీపతి, ఏ-10 వేల్పూరు వంశీని కూడా కోర్టులో హాజరుపర్చారు. అయితే వంశీకి వచ్చేనెల 8 వరకు పొడిగిస్తూ న్యాయాధికారి ఆదేశాలు ఇచ్చారు. కాగా, వల్లభనేని వంశీ మోహన్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి.

# మద్యం"తర మూత మండల పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్





దేవరపల్లి/పలనాడు జ్యోతి ప్రతినిధి: ప్రభుత్వ మద్యం పాలసీకి వ్యతిరేకంగా నడుచుకునే షాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్ డిమాండ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి, గౌరీపట్నం వైన్ షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయించడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం నాడు షాపును మూసేసి ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో బాటిల్ పై పది రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని వినియోగదారులు తనకు ఫిర్యాదు చేయడంతో విషయాన్ని స్థానిక ఎక్సైజ్ సీఐ దృష్టికి తీసుకువెళ్లిన ఏమాత్రం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం పాలసీకి వ్యతిరేకంగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తే పార్టీ తరఫునుంచి ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి మద్యం ధరలను అరికట్టాలని ఆయన కోరారు

# రీ సర్వే రైతులు సద్వినియోగం చేసుకోవాలి- అయినవిల్లి తహసిల్దార్




పలనాడు జ్యోతి మార్చి 25: అయినవిల్లి మండలం చింతనలంక, పోతుకుర్రు గ్రామాలలో రీ సర్వే సంబంధించి తహశీల్దార్ నాగలక్ష్మమ్మ అధ్యక్షతన ర్యాలీ గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది, రైతులందరూ ఈ కార్యక్రమం వినియోగించుకోవలసిందిగా సూచనలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలు,రైతులు రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొనడం జరిగింది.

# రాజ్యాంగంపై అవగాహన 2వ జిల్లా సదస్సును జయప్రదం చేయండి



పల్నాడుజ్యోతి : మార్చి25,(కూనవరం) అల్లూరి సీతారామరాజు జిల్లా,అంబేద్కర్ యువజన సంఘం ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 3 4 2025వ తేదీనరాజ్యాంగంపైఅవగాహన సదస్సు కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కాచవరం గ్రామం అంబేద్కర్ సెంటర్ నందు నిర్వహించనున్నట్లు నాయకులు ములకలపల్లి కిషోర్ ,కనకం శ్రీమన్నారాయణ లు జిల్లా సదస్సు కార్యక్రమానికి సభ అధ్యక్షత వహిస్తున్న కెవిపిఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు కొక్కెరపాటి రవీంద్ర ఒక ప్రకటనలో వెల్లడించారు ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా ప్రముఖ న్యాయవాదులు విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు, విద్యావంతులు హాజరవుతున్నట్లు వారు వెల్లడించారు

# ఇలపర్రు సిద్ధాంతంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




పాలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: మార్చి 25 పెనుగొండ మండలం, ఇలపర్రు, సిద్ధాంతం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పి. స్పందన సమక్షంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రీ మాన్సూన్ డ్రైవ్ సోయగం సాగు ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ప్రస్తుత వ్యవసాయ సాగు అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడకం ద్వారా, రెండు పంటలు అయిన అనంతరం భూమిని బీడు పెట్టుట వలన భూములో సేంద్రీయ కర్బన శాతం తగ్గుముఖం పట్టి నేలలు నిస్సారం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులుఆర్ ఎస్ కె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 6 నుంచి సమ్మెలోకి వెళ్తాం

అనంతపురం :పలనాడు జ్యోతి: శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మికులకు పెండింగ్ వేతనాలు, ఇతర సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించకుంటే ఏప్రిల్ 6వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు తెలిపారు. అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో కార్మికులతో కలిసి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ శ్రీరామిరెడ్డి తాగునీటి విభాగంలో పని చేస్తున్న కార్మికులకు 6 నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వేతనాలు అందక కుటుంబ పోషణకు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 2024 సమ్మె హామీలు అమలు చేయాలన్నారు. లేని పక్షంలో కార్మికులు సమ్మెలోకి వెళ్తారని తెలిపారు.

# మొదలైన తూర్పు కనుపూరు ముత్యాలమ్మ జాతర



నెల్లూరు ( పలనాడు జ్యోతి) మార్చి 25 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉమ్మడి నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న ముత్యాలమ్మ తల్లి భక్తుల పాలిట కొంగు బంగారంగా , భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ముత్యాలమ్మ తల్లి విరాజిల్లుతుంది . అమ్మవారిని దర్శించుకునేందుకు తమిళనాడు , కర్ణాటక , తెలంగాణ రాష్ట్రాల నుండి విశేష సంఖ్యలో భక్తులువచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు . మంగళవారం , శుక్రవారం , ఆదివారం రోజుల్లో అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు అమ్మవారి ఆలయంలో నిత్య పూజలతో పాటు పండుగలు పర్వదినాల నాడు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . ఈ క్రమంలో అమ్మవారికి కి దసరా పండుగ సందర్భంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు .. అమ్మవారి మాలాధారణ తో దీక్షలు పూర్తిచేసుకుని అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది పొరుగు రాష్ట్రమైన తమిళనాడు రాష్ట్రం నుండి అత్యధిక సంఖ్యలో అమ్మవారి మాలధారణ తో అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుంది . మానసిక రోగులు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నిద్రించిన వారి సమస్య తీరుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం . భక్తుల సౌకర్యార్థం గూడూరు ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రతిరోజు బస్సు సర్వీసులు నడుస్తున్నాయి . ఆలయ పరిసర ప్రాంతంలో భక్తులు వసతి చేసేందుకు వసతి గృహాలు నిర్మించి ఉన్నారు . అదేవిధంగా భక్తులు అమ్మవారికి నైవేద్యాలు తయారు చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఉన్నారు . దేవస్థానంలో నిత్యాన్నదానం కోసం నిర్మాణాలు జరుగుతున్నాయి . జిల్లా కేంద్రమైన నెల్లూరు నుండి 40 కిలోమీటర్ల దూరంలో అదేవిధంగా డివిజన్ కేంద్రమైన గూడూరు నుండి 40 కిలోమీటర్ల దూరంలో అమ్మవారి దేవస్థానం ఉంది . అమ్మవారి దేవస్థానానికి వెళ్లేందుకు అవసరమైన ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంది . మార్చి 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించేందుకు అధికారులు నిమగ్నమై ఉన్నారు . అమ్మవారి జాతరలో భక్తులు వెయ్యి కళ్ళ కుండలకు వేపాకు కొమ్మలు అలంకరించి అమ్మవారి గుడి చుట్టూ ప్రదర్శనలు చేయడం ద్వారా వారి మొక్కులను తీర్చుకుంటారు . అదేవిధంగా కోడి పిల్లలు , దున్నపోతులు అమ్మవారికి సమర్పించుకుంటారు . కోరిన భక్తులకు కొంగు బంగారమై అమ్మవారు విశేష కీర్తి గడించారు . అమ్మవారి జాతర సాంప్రదాయబద్ధంగా కొనసాగుతూ ఉంది . ఈ క్రమంలో రానున్న జాతర ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు .

జాతర నేపథ్యం

సుమారు 150 సంవత్సరాల క్రితం గూడూరు తాలూకా పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో కలరా సోకిన అనేక మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నా తరుణంలో తీరప్రాంత గ్రామమైన కొమరవారి పాలెం గ్రామానికి చెందిన ప్రస్తుతం చిల్లకూరు మండలంలోని గ్రామమైన ఒక భక్తునికి స్వప్నంలో కనబడి ముత్యాలమ్మ తల్లి తాను తూర్పు కనుపూరు గ్రామ సమీపంలో శిలగా వెలిసే ఉన్నానని , తనకు గుడిని నిర్మించి పూజలు చేస్తే అరిష్టాలు తొలగిపోతాయని చెప్పినట్లు పెద్దల ద్వారా తెలుస్తోంది . దీంతో ఆ గ్రామ ప్రజలు అమ్మవారు స్వప్నంలో చెప్పిన ఆ ప్రాంతానికి వెళ్లి చూడగా అమ్మవారు పుట్టుశిలా రూపంలో భక్తులకు దర్శనమివ్వడంతో గ్రామస్తులు అమ్మవారికి పూజలు చేయడంతో అరిష్టాలు అన్నితొలగిపోయాయని పెద్దల ద్వారా తెలుస్తోంది . దీంతో ఆ ప్రాంత ప్రజలు ముత్యాలమ్మ అమ్మవారి పేరుతో పూజలు చేయడం ప్రారంభించారు . ఆ గ్రామానికి చెందిన సింహాద్రి రామలింగయ్య శెట్టి 1918 లోతొలిసారిగా అమ్మవారికి జాతర నిర్వహించినట్లు తెలుస్తుంది . అప్పటినుండి అమ్మవారికి జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది .

పోలేరమ్మవిగ్రహ ప్రతిష్ట

అమ్మవారి జాతర సందర్భంగా ముత్యాలమ్మ సోదరి అయిన పోలేరమ్మ విగ్రహాన్ని ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ఎదురుగా తూర్పువైపున మిట్ట ప్రాంతంలో ప్రతిష్టించి మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి , పోలేరమ్మ ను సాగనంపడం తో జాతర ముగుస్తుంది . అ ప్రతిష్టించేందుకు తాటాకులతో గుడిసెను ఏర్పాటు చఅమ్మవారి జాతరలో గొల్లల వేడుక ప్రత్యేకం అమ్మవారి జాతరలో గురునాథ స్వామి , అంకమ్మ , పరశురాముడు లను వైభవంగా గ్రామోత్సవం నిర్వహిస్తారు . ఈ గ్రామోత్సవంలో గొల్లలు వీరతాళ్లు వేస్తూ నృత్యాలు చేస్తారు .. దాతల సహకారంతో ఇటీవల అమ్మవారికి బంగారు చీర చేయించారు బంగారు చీరలో అమ్మవారి దర్శనం భక్తులకు ఎంతో సంతృప్తిని కలిగిస్తుంది..

# ప్రతి కార్యకర్త కూటమి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలనుప్రజలకు వివరించాలి




ముప్పాళ్ళ:పలానాడు జ్యోతి:- తెలుగుదేశం పార్టీ సభ్యత్వపంపిణి కార్యక్రమం లో పాల్గొన్న శాసన సభ్యులు కన్నా ముప్పాళ్ల మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు. మండల బూత్ ఇంచార్జ్ లకు మరియు నాయకులకు కార్యకర్తలకు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. కన్నా లక్ష్మీనారాయణ కుటుంబ సాధికార సారుదులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారథి ఉంటారని. వారికి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి కుటుంబ సాధికార సారథులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హొదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 29న శ్రీకృష్ణదేవరాయ "విశ్వావసు నామ ఉగాది" వేడుకలు




పలనాడు జ్యోతి: శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో 29వ తేదీన జరుగనున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది మహోత్సవ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలు నగర కార్పోరేషన్ మేయర్ గంగాడ సుజాత తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా తెలుగువారికి అత్యంత ప్రధానమైన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ప్రముఖ సాహితీ వేత్తలకు శ్రీమతి కుర్రా కోటి సూర్యమ్మ స్మారక పురస్కారాన్ని అందించటం, కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ సాహితీ సంస్థ కార్యవర్గాన్ని అభినందించారు. సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ స్థానిక కాపు కళ్యాణ మండపంలో 29వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి పంచాంగ శ్రవణంతో శ్రీ విశ్వావసునామ ఉగాది కవితా మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అన్నారు. చందు డాన్స్ అకాడమీ వారిచే వినూత్న సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు జరుగుతాయని అన్నారు.. అనంతరం జరిగిన ప్రధాన సభలో శ్రీమతి కుర్రా కోటి సూర్యమ్మ స్మారక సాహిత్య జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త డా. కప్పగంతుల మధుసూదన్ కు, శ్రీ విశ్వావసు నామ ఉగాది ప్రతిభా పురస్కారాలను సాహిత్య సాంస్కృతిక సేవా రంగాలలో విశేషంగా కృషి చేస్తున్న యు.వి రత్నం, లంకా ప్రసన్న కుమార్ శర్మ, వెంకబలిమి సాంబశివరావు, దన్నారపు మస్తాన్ రావు, సుంకర కళ్యాణి స్వర్ణ హర్షిత తదితరులకు అందజేస్తామని ఆయన తెలిపారు. కనుక కవులు కళాకారులు సాహితీవేత్తలు తెలుగు భాషాభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ అధ్యక్షులు ఈదుపల్లి గుర్నాథరావు, ప్రముఖ ఇ.యన్.టి వైద్యులు నారపుశెట్టి శ్రీనివాసరావు, మునిసిపల్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య కళామిత్రమండలి అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు, వివిధ సంస్థల ప్రతినిధులు అనుమల మహేంద్ర కుమార్, మద్దులూరి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# నవోదయ ఫలితాలలో ప్రతిభ చూపిన శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు.






ఉలవపాడు మార్చ్ 25 పలనాడు జ్యోతి. ఉలవపాడు శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు దార్ల దీక్షిత్. పాపనబోయిన బాల మురళీధర్ విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ మాట్లాడుతూ 2025 సంవత్సరానికి గాను 10మంది విద్యార్థులు పరీక్షలలో పాల్గొనగా, ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం నవోదయ పరీక్షలో ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాము అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీ సాయి పాఠశాల ప్రిన్సిపల్ యల్. మౌనిక శుభాకాంక్షలు తెలిపారు.

# అంతర్వేద శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం 26లక్షలు








అమలాపురం పలనాడు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25:సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందు హుండీలు తెరచి లెక్కించగా 39 రోజులకుగాను (14-02-2025 నుండి 25-03-2025)

ప్రధాన ఆలయ హుండిల ద్వారా :- రూ.25,86,985/-
గుర్రలక్క అమ్మవారి హుండీ :- రూ. 20,676/-
అన్నదానం హుండిల ద్వారా :- రూ.41,152 /-
మొత్తం :-రూ. 26,48,813/- ఆదాయం వచ్చిందని తెలిపారు.

ఈ కార్యక్రమము దేవదాయ అమలాపురం తనిఖీదారు జె. రామలింగేశ్వరరావు పర్యవేక్షణలో , ఎంపీటీసీ బైరా నాగరాజు , సర్పంచ్ కొండా జాన్ బాబు, పల్లిపాలెం సర్పంచ్ ఒడుగు శ్రీనివాస్ సమక్షములో ఆలయ సిబ్బంది హుండీలు తెరచి లెక్కించుట జరిగింది.

# పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి బిసి ఐక్యత భవన్ డిమాండ్



కావలి (పలనాడు జ్యోతి ) మార్చి 25 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలిలో సామాజిక సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆయన సతీమణి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి పూలే ను భారతరత్నతో సత్కరించాలని బిసి ఐక్యత భవన్ డిమాండ్ చేస్తుంది. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగం రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మా గురువు మహాత్మ జ్యోతిరావు పూలే చెప్పుకునే వ్యక్తి, మహాత్మ బిరుదుతో గాంధీజీని, పూలేని మాత్రమే ప్రజలు పిలుస్తారని, 19వ శతాబ్దంలో పూలే దంపతులు మహిళల విద్య, కులాలు వ్యవస్థ వ్యతిరేకంగా పోరాటాలు చేసి ప్రజల్లో చైతన్య తీసుకొచ్చిన గొప్ప దంపతులని వారికి వెంటనే భారతరత్న బిరుదుతో సత్కరించాలని బీసీ ఐక్యత భవన్ డిమాండ్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం పూలే దంపతులకు వెంటనే భారతరత్నంతో సత్కరించి మహానుభావులకి గుర్తించుకోవాలని సందర్భంగా బీసీ ఐక్యత భవన్ డిమాండ్ చేస్తుంది.తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా శాసనసభలో పూలే భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి పంపాలని బీసీ ఐక్యత భవన్ డిమాండ్ చేస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో కూడా మహాత్మ జ్యోతిరావు పూలే పేరున జిల్లాకు పెట్టాలని తెలుగు రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఐక్యత భవన్ డిమాండ్ చేస్తుంది.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# నవోదయ 2.0 సారా రహిత ఆంధ్రప్రదేశ్ అవగాహన సదస్సు




అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 25: సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నవోదయం 2.0 నిమిత్తం 1).కామనగరువు, 2) రెడ్డిపల్లి 3). తండవపల్లి గ్రామాలలో నాటుసారా తయారు చేయుట వలన అమ్ముట వలన మరియు త్రాగుట వలన కలిగే నష్టాలను వివరిస్తూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అమలాపురం వారి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కలిపించడం జరిగింది.కార్యక్రమంలో ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది, స్కూల్ సిబ్బంది ,అమలాపురం ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ వి.టివివి సత్యనారాయణ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ అయినా పి బాలాజీ, సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఏసి ఎన్ఫోర్స్మెంట్ కాకినాడ వారు, అనధికారికంగా మద్యం వికయిస్తున్న తొంట సుబ్రహ్మణ్యం, అంబాజీపేట గ్రామము, దొమ్మేటి గోపాల కృష్ణ బండారు లంక గ్రామము ఇద్దరు వ్యక్తుల పై కేసు వ్రాసి ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ అమలాపురంలో ఇవ్వడం జరిగింది. సదురు ముద్దాయిలను ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ అమలాపురం సబ్ ఇన్స్పెక్టర్ వారు రిమాండ్ కు పంపించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

# జాతీయస్థాయి ఎడ్లబల ప్రదర్శన.. తెనాలి.



తెనాలి ( పల్నాడు జ్యోతి ) మార్చి 25 ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ఎడ్లబల ప్రదర్శన, తెనాలి - వేమూరు తెలుగుదేశం పార్టీ 29.03.2025 వ రోజున తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రోజు నుండి 04.04.2025వ తేదీన అనగా శుక్రవారం రోజున ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ జన్మదినం రోజు వరకు అత్యంత వైభవోపేతంగా జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బండలాగుడు బలప్రదర్శన కార్యక్రమములు 2 పళ్ళ విభాగము, 4 పళ్ళ విభాగము, పళ్ళ విభాగము, న్యూ క్యాటగిరి విభాగము, సబ్ జూనియర్స్ విభాగము, జూనియర్స్ విభాగము మరియు సీనియర్స్ విభాగాలలో అత్యంత ఘనంగా ప్రదర్శనలు నిర్వహించబడును వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణం తెనాలి.

# బి ఎం ఆర్ యువసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



కావలి (పలనాడు జ్యోతి )మార్చి 25 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలిలో కుందుర్తి రవి తల్లి వర్ధంతి సందర్భంగా ఈ రోజు రైల్వే ఏ ఎస్ ఎం కుందుర్తి రవి తల్లి నీలవేణి 23 వర్ధంతి సందర్భంగా ముంగుమూరు ఆదరణ కేంద్రం సభ్యులకు వ్యాధి గ్రస్తులకు హైవే మీద పేద పజలకు అన్నధానము స్వీట్లు పండ్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమం లో బీద మస్తాన్ రావు యువసేన అధ్యక్షులు సమీఉల్లా మాట్లాతు రవి కి వారి కుటుంబ సభ్యుల కు ఆ దేవుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లంగా చూడాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమం లో పాల్గన్న ఆధారణ కేంద్ర డైరెక్టర్ కంటే పల్లి భవాని కి మరియు కుందుర్తి రవి కుటుంబ సభ్యులు భార్య కుమారి రాధ మైత్రియి మరియు చెల్లెలు బావ సురేఖ బొడ్డు శ్రీనివాసులు (రైల్వే ఎస్సీ ఎస్టి చైర్మన్ బిట్రగుంట ) కి ధన్యవాదములు షైక్ సమీఉల్లా బాషా బీద మస్తాన్ రావు యువసేన అధ్యక్షులు

# పారిశుధ్య కార్మికులకి దుస్తులు పంపిణీ.



కొల్లిపర పలనాడు జ్యోతి: కొల్లిపర మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కొల్లిపర సర్పంచ్ పిల్లి రాధిక, వైస్ సర్పంచ్ అవుతూ కృష్ణారెడ్డి. గ్రామ సెక్రెటరీ అలకనంద. మరియు గ్రామ వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



కావలి (పలనాడు జ్యోతి) మార్చి 25 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలిలో హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సంధర్బ ముగ నిరుపేద బాదుల్లా కుటుంబానికి రైస్ బ్యాగ్ తో పాటు నిత్యావసర సరుకులు, బి. వి. రత్నమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎం. వి. ఎన్. ప్రసాద్ గారి దాత్రుత్వం తో అందించడం జరిగింది. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి కావలి పట్టణ వెంగళరావు నగర్ 23వ వార్డ్ కు చెందిన ఆటో డ్రైవర్ పక్షవాతముతో, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన షేక్. బాదుల్లా కుటుంబానికి దాతల సహకారం తో అండగా నిలుస్తున్న హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా చేస్తున్న సామాజిక సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. విశ్రాంత లెక్చరర్ ప్రసాద్ రావు వారి శ్రీమతి రత్నమ్మ పేరుమీద ఎన్నో సామాజిక సేవా కార్యక్రమములు, విద్యార్థులకు ప్రతిభపాటవపోటీలు, నిర్వహిస్తున్నారని , వారికి అభినందనలు తెలుపు తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, అధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా, ఉపాధ్యక్షులు విజయ్. దేవరకొండ, సంస్థ సలహాదారులు చెవూరు. ప్రభయ్య, బి. వి. రత్నమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎం. వి. ఎన్. ప్రసాద్ రావు, సయ్యద్. నౌషాద్ అలీ, బాదుల్లా కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రతి కుటుంభ సమస్య పరిష్కారంలో పార్టీకి-అధికార యంత్రాగానికి అనుసంధానంగా బృహొత్తర వ్యస్థకు కార్యరూపం



కావలి (పలనాడు జ్యోతి) మార్చి 25 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి లో పార్టీ జాతీయ విధానం మేరకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ప్రణాళికల ననుసరించి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి నేతృత్వంలో కావలి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీలో మరో సంరభానికి శ్రీకారం ప్రతి అరవై మంది ఓటర్లకు ఇద్దరు ఔత్సాహిక సేవాతత్పరుత కలిగిన వారిని కుటుంభ సాధికార సభ్యులుగా నియామకం ఏ ప్రతిఫలం ఆశించకుండా సమాజ వికాసంలో భాగమైయ్యేందుకు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి నేతృత్వంలో పని చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న యువతరంగం ఏ కార్యక్రమమైనా క్షణాలలో స్థానిక పార్టీ నాయకత్వ మార్గ నిర్దేశనంలో సంబంధిత ప్రజానీకానికి తెలియజేయడం, అధికార యంత్రాంగంతో మమేక పరచడం వ్యవస్థ లక్ష్యం ప్రజా సమస్యల సత్వర పరిష్కారంలో మరింత చొరవగా అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆలంబనగా పారదర్శకమైన ప్రజా పాలన అందించేండమే అంతిమ లక్ష్యం ఇప్పటికే నియోజకవర్గ ప్రజలతో మమేకమై నిరంతరం అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి కె ఎస్ ఎస్ వ్యవస్థ ఏర్పాటుపై మరింత హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం

# పూరేటిపల్లిలో 70 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత



పలనాడు జ్యోతి గుడ్లూరు మార్చి 25 ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇతర పట్టణ ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధపరచిన 70 బస్తాల అక్రమ రేషన్ బియ్యాన్ని గుడ్లూరు పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం గుడ్లూరు మండలంలోని పూరేటిపల్లికి సమీపంలో కొందరు అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు తొలుత గ్రామస్తుల నుంచి పోలీసులకు సమాచారం రావడం జరిగిందని దీంతో స్పందించిన పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అక్రమంగా తరలిపోతున్న 70 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది . ఈ అక్రమ రవాణా సాగిస్తున్న నరసింహ, శివారెడ్డి ,శివకుమార్ అనే ముగ్గురిని అదుపులోకి తీసుకొని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రావు మంగళవారం తెలిపారు.

# నెల్లూరు రూరల్ లో శరవేగంగా అభివృద్ధి పనులు.



నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 25 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30 మరియు 31వ డివిజన్ లలో స్థానిక ప్రజలతో కలసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. వీలైనంత త్వరగా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తిచేసి, ప్రజలకు అందిస్తాం. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. మంచి కార్యక్రమములు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని ప్రజలందరూ ఆశీర్వదించండి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్ ను మరింతగా ముందుకు తీసుకుపోయేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆ భగవంతుడు మరింత శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి 303 పనులకు శంకుస్థాపనలు చేశాము, మే 20వ తేదీన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలసి ప్రారంభిస్తాము. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# డిఎస్‌సి అభ్యర్థుల డీలా!



గుంటూరు:పలనాడు జ్యోతి: ఎనిమిది నెలలుగా అదిగో-ఇదిగో అంటూ ఊరిస్తున్న డిఎస్‌సి నోటిఫికేషన్‌ను పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ప్రకటిస్తామని సిఎం చంద్రబాబు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటనలు నీటిమీద రాతలుగానే మిగిలిపోయాయి. ఎన్నికల్లో పట్టభద్రుల ఓట్లు పొందిన కూటమి ప్రభుత్వం ఎన్నికల కోడ్ ముగిసి 20 రోజులు దాటినా ఇంత వరకు ఎటువంటి స్పందన లేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా వచ్చే జూన్ కల్లా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ అని ప్రకటనలు గుప్పించినా ఇంత వరకు ఏ స్థాయిలోనూ కదలిక లేదు. తాజాగా ఎస్‌సి వర్గీకరణకు డిఎస్‌సికి ముడిపెట్టడం వల్ల మరింత జాప్యమవుతుందని చెబుతున్నారు. అంతేగాక డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల కంటే ముందుగా పాఠశాలల రేషనలైజేషన్ చేయాలనే తలంపుతో అధికారుల్లో ముమ్మర కసరత్తు చేస్తున్నారు. కనీస సంఖ్యలో విద్యార్థులు లేని పాఠశాలలను దూరంగా ఉన్నపాఠశాలల్లో వీలనానికి పేరేంట్స్ కమిటీ ద్వారా తీర్మానం చేసే పనిలో ఎంఈవోలున్నారు. ఈ బాధ్యతలను ఎంఈవోలుకు అప్పగించిన ప్రభుత్వం క్రమంగా పాఠశాలల సంఖ్యను తగ్గిస్తుందనే ఆందోళన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ఉంది. ఈ పరిణామం నిరుద్యోగుల్లో కూడా ఆందోళన కలిగిస్తోంది. పాఠశాలలు తగ్గిస్తే పోస్టులు కూడా తగ్గుతాయోమోనన్న భావన డిఎస్‌సి అభ్యర్థుల్లో నెలకొంది. గత ప్రభుత్వం జారీ చేసిన జివో 117 రద్దు చేశామని చెబుతున్న కూటమి ప్రభుత్వం మళ్లీ అదేబాటలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన విద్యా విధానం అమలుకు ఆసక్తి చూపుతోంది. విద్యా సంస్కరణల కొనసాగింపులో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాలల కుదింపునకు కసరత్తు జరుగుతోంది. 117 జీవో రద్దుచేసినా పలు పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల నియామకం చేపట్టలేదు. గత ప్రభుత్వం 3, 4, 5 తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసినట్టుగానే కూటమి ప్రభుత్వం కూడా ఇదే బాటలో ఒక మండలంలో ఒక మోడల్ స్కూలు కొనసాగిస్తామని చెబుతూ మిగతా పాఠశాలల్లోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో వీలీనం దిశగా అడుగులేస్తోంది. దీనివల్ల తక్షణం విద్యార్థులకు పాఠశాలలు దూరం అయ్యే పరిస్థితి ఉండగా కాలనుగుణంగా ఉపాధ్యాయుల పోస్టుల సంఖ్య తగ్గడం అనివార్యంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయులు అవుదామున్నకున్న వారిలో నిరాశ, నిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో 6600 పోస్టులకు డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేయగానే ప్రైవేటు విద్యా సంస్థల్లో చేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగాలను వదులుకుని శిక్షణా కేంద్రాలకు పరుగులు పెట్టారు. ఆతరువాత కొద్ది రోజులకు ఈ నోటిఫికేషన్ నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పోస్టుల భర్తి చేస్తామని సిఎం చంద్రబాబుతోపాటు పవన్ కల్యాణ్ తదితరులు హామీలు గుప్పించారు. జూన్ 12న ప్రమాణ స్వీకారం సందర్భంగా సిఎం చంద్రబాబు 16 వేల ఖాళీల భర్తీకి మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేస్తామని తొలిసంతకం చేశారు.

ఇప్పటికి దాదాపు 9 నెలలు గడిచింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉపాధ్యాయ నిరుద్యోగులు శిక్షణా సంస్థల్లో తమ శిక్షణలను కొనసాగిస్తున్నారు. కొంతమంది శిక్షణ పూర్తి చేసుకుని ఇళ్ల వద్ద కసరత్తు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 50 వేల మంది నిరుద్యోగులున్నారు. గత జూన్ నాటికి జిల్లాలో 1060 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం 8 నెలలుగా కాలయాపన చేయడంపై ఉపాధ్యాయ నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

# పేదల కాలనీల్లో వసతులు కల్పించాలి



గుంటూరు :పలనాడు జ్యోతి: గుంటూరు నగరంలో పేదలు నివసిస్తున్న వివిధ కాలనీలలో తాగునీరు, మురుగు కాల్వలు, సిమెంట్ రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజాచైతన్య యాత్రల ముగింపు సందర్భంగా సోమవారం జిఎంసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బి.ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నళినీకాంత్ మాట్లాడుతూ నగరంలో వివిధ ప్రాంతాల్లో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించి సమస్యలు తెలుసుకున్నామని, మురుగు కాల్వలు, తాగునీరు, రోడ్లు వంటి ప్రధాన సమస్యలు అనేకం తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. అద్దె ఇంట్లో ఉ ండలేక టిక్కో గృహాలకు వచ్చిన వారు కనీస వసతుల్లేక తిరిగి అద్దె ఇళ్లకు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. జిఎంసి సరఫరా చేస్తున్న తాగునీరు దుర్వాసన వస్తోందని, అది కూడా రెండ్రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారని, అందరికీ సరిపోవట్లేదని తెలిపారు. పైపులైన్లు లీకులు వచ్చి గోడలకు చెమ్మ వస్తోందన్నారు. డ్రెయినేజిలు పూడుకుపోయాయని, ఇంట్లో నీరు బయటకు వెళ్లట్లేదని అన్నారు. కళ్యాణినగర్, రత్నగిరినగర్, పుచ్చలపల్లి సుందరయ్య కాలనీ, ప్రగతినగర్, వెంకటాద్రిపేట, పాతగుంటూరు దుర్గానగర్, శ్రామికనగర్, జానీ స్వరాజ్ నగర్‌లలో తాగునీరు నీరు సక్రమంగా సరఫరా అవ్వట్లేదన్నారు. రోడ్లు, డ్రైనేజిలు లేవన్నారు. కళ్యాణినగర్, రత్నగిరినగర్, వెంకటాద్రిపేటల్లో కొంతమందికి ఇంటి పన్నులు వేశారని, ఇంటిపన్నులు లేనివారికి ట్యాప్ కనెక్షన్లు ఇవ్వలేదని తెలిపారు. సిమెంట్లు రోడ్లు వేయకపోవటంతో పేదలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలన్నీ పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, బి.సత్యనారాయణ, నగర నాయకులు షేక్ ఖాశీం షహీద్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నికలకు ముందు అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నా ఎన్నికల అనంతరం ప్రజలను పట్టించుకోవటం లేదని విమర్శించారు. వేసవిలో తాగునీరు లేకుండా ఎలా ప్రజలు బతుకుతారని ప్రశ్నించారు. ధర్నా అనంతరం వివిధ కాలనీల నుండి వచ్చిన పేదలు నగక కమిషనర్ పులి శ్రీనివాసులును కలిసి వినతిపత్రాలు అందజేశారు. కమిషనర్ స్పందిస్తూ టిడ్కో గృహాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు ఏప్రిల్ నుండి అక్కడే పెన్షన్‌లు, రేషన్ ఇచ్చేట్లు అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కళ్యాణినగర్, రత్నగిరి నగర్‌లలో పర్యటించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. కళ్యాణినగర్, రత్నగిరినగర్, వెంకటాద్రిపేటలలో నివాసం ఉంటున్న పేదలకు అందరికి ఇంటిపన్నులు వేసి ఇంటింటికి ట్యాప్ కనెక్షనల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. నగరంలో ఎక్కడా తాగునీటి సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ధర్నాలో సిపిఎం నాయకులు ఆది నికల్సన్, షేక్ ఖాశీంవలి, టి.శ్రీనివాసరావు, జి.వెంకట్రావు, ఎ.కళ్యాణి, జి.లూథర్‌పాల్, షేక్ బాషా, సీపాన పద్మనాభుడు, ఎ.వీరవర్మ, టిడ్కో గహాలు, వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



## విప్లవం కన్న ఎర్ర సూర్యుడు భగత్ సింగ్- బంజారా భజరంగీ భేరి



ఏలూరు జిల్లా మార్చి 25 పలనాడు జ్యోతి:బంజారా భజరంగీ భేరి ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గం లోని కృష్ణాపురం గ్రామంలో విప్లవవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ విప్లవం మానవ జాతికి శాశ్వత హక్కు అనీ, స్వాతంత్ర్యం ప్రతి ఒక్కరీ జన్మహక్కు అనీ నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి న విప్లవ వీరుడు భగత్ సింగ్ అని బంజారా బజరంగీ భేరి నాయకులు అన్నారు.భరత మాత దాస్య విముక్తికై విప్లవ మార్గంలో పోరాడిన ఎర్ర సూర్యుడు భగత్ సింగ్ అని అన్నారు. ఉరితాడును ముద్దాడి వరమాలగా మెడలో వేసుకుని ఉరి కంభంపై నిదురించిన విప్లవం కన్న ముద్దు బిడ్డ భగత్ సింగ్ అని అన్నారు. ప్రేమకు చిహ్నంగా తాజ్ మహల్ ను గుర్తించి నట్లే, సెట్లేజ్ నది ఒడ్డున ఉన్న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల సమాధి అయిన తేజ్ మహల్ ను దేశభక్తి చిహ్నంగా భారత ప్రభుత్వం గుర్తింపును కలిపించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జరభల రమేష్, భూక్యా రాములు, భూక్యా కృష్ణ, భూక్యా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి టీ నర్సాపురంమండల అధ్యక్షులుగా దామిశెట్టి




ఏలూరు జిల్లా మార్చి 25 పలనాడు జ్యోతి టీ.నరసాపురం మండలం బీజేపీ ఎన్నికల సమావేశంఈరోజుమక్కినవారి గూడెం లో జరిగింది. ఈ కార్యక్రమం మాజీ అధ్యక్షులు మలేంపాటి హరిబాబు అధ్యక్షతన మండలం ఇంచార్జ్ రాష్ట్ర బీసీ నాయకుడు మోడేపల్లి నాగు మండలం రిటర్నింగ్ అధికారి కొండేపాటి రామకృష్ణ జిల్లా కార్యదర్శి జట్లా రాంబాబు జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు కాంచన మాల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులు గా దామిశెట్టి సాయి విశ్వనాథ్ గారిని ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. మొదటిగా నలుగురు వీరంకి అయ్యప్ప రాయల మల్లేష్ పాపోలు పూర్ణ శేఖర్ సాయి విశ్వనాథ్ పోటీపడగాఏకపక్షం గా విజయం సాయి విశ్వనాథ్ కి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రామలింగేశ్వరరావు సత్యన్నారాయణ శ్యాం సుందర్ వినయ్ ప్రసాద్ వెంకట్రావు దుర్గాప్రసాద్ నాగార్జున దినేష్ వెంకటేశ్వరరావు సాదు ప్రసాద్ వాసు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతుల ధర్నా
## కోకో రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యం

ఏలూరుజిల్లా మార్చి 25 పలనాడు జ్యోతి కోకో గింజల కొనుగోళ్ళను కంపెనీలు నిలిపివేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కోకో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. రైతులు వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలంటూ కోకో రైతులు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారికి కోకో రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. గత నెల రోజులుగా కోకో రైతులు కోకో గింజలు కొనుగోలు,ధర సమస్యలపై రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారని చెప్పారు.ఈ సమస్యలపై అధికారులు, ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడినా కోకో గింజలు కొనుగోలు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ఆన్ సీజన్ కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా




నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇవ్వడం లేదన్నారు. వివరంగా నష్టపోయి అప్పులు పాలు అవుతున్న కోకో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన పరిష్కారం చూపకుండా మరింత ఆలస్యం చేస్తే కోకో రైతులు మరింతగా నష్టపోతారని చెప్పారు. కంపెనీలు రైతులను భయపెట్టి రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయని చెప్పారు. కిలో కోకో గింజలకు గత నెల రోజుల క్రితం రూ.650 ఉంటే ఆధరను రూ 550,ఆపై రూ. 500 తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆన్ సీజన్ గింజలను రూ. 200 నుండి రూ. 240 కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వమే రంగంలోకి దిగి కోకో రైతుల వద్ద ఉన్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయాలని, ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు నిలుపుదల చేయాలని కోరారు. కోకో గింజలకు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు.ఉద్యాన శాఖ నుండి రావాల్సిన సబ్సిడీ బకాయిలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కొబ్బరి రైతు సంఘం ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి, పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం పరిధి ఆయిల్ పామ్ రైతు సంఘం అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుదిబండి వీర రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కోనేరు సతీష్ బాబు వివిధ మండలాల నుండి వచ్చిన కోకో రైతులు పాల్గొన్నారు.

## సిగ్నల్స్ లేనిఏజెన్సీగ్రామాలలో ఆన్ లైన్ కు బదులు ఆఫ్ లైన్ సదుపాయంకల్పించాలని డిమాండ్ చేస్తున్న వంశి కుంజం






అల్లూరి సీతారామరాజు జిల్లా: మార్చి 25 పలనాడు జ్యోతి మార్చి 24,రంపచోడవరం మండలం తామరపల్లి సచివాలయంలో సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి గారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ముందుగా సచివాలయం సిబ్బంది వివిధ రకాల సర్వేలు వివరించారు అనంతరం ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం మాట్లాడుతూ మీరు చేసే వివిధ రకాల సర్వేలు పూర్తిగా ఆన్ లైన్ లో ఉన్నాయి మన పంచాయతీ గ్రామలో కొన్ని గ్రామాలకు సిగ్నల్స్ లేని గ్రామాలు ఉన్నాయిని వాటి కోసం గ్రామాల్లోని ప్రజలను ఈ సర్వ్ ల పరంగా ఎండలకి తీవ్రతకు గురికాకుండా సిగ్నల్ పడే చోటకు తీసుకొని రావొద్దని కావాలిస్తే మీరు ఉన్నత అధికారులతో మాట్లాడి ఏజెన్సీ గ్రామాలలో ఆన్ లైన్ కి బదులు ఆఫ్ లైన్ సదుపాయం కల్పించాలని సదరు అధికారుకాలకు తెలియపరచండిని, ప్రతి ఇంటిలో కనీస వసతులు ఉన్నాయిని,ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తిఅయిన ఇంకా ఆన్ లైన్ లో వ్యవస్థ ఏదయినా దరఖాస్తు పెట్టాలన్న ఓపెన్ కావడం లేదని తెలియపరుస్తున్నారుని అలాగే మరుగుదొడ్లు లేక చాలా మంది గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని దానిని కూడా మినిట్స్ బుక్ లో రాసి ఉన్నత అధికారులు దృష్టిలో పెట్టండిని తెలిపాను ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సోదే చిట్టి దొర, పంచాయతీ కార్యదర్శి భారతి,పిసా ఉపాధ్యక్షులు వేమన్న, కార్యదర్శి కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## ఐఎన్‌టియుసి జిల్లా నూతన అధ్యక్షుడిగా వాసంశెట్టి గంగాధర్ నియామకం

రాజమహేంద్రవరం: మార్చి 25 పలనాడు జ్యోతి ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) జిల్లా నూతన అధ్యక్షుడిగా ప్రముఖ కార్మిక నాయకుడు, రాజమండ్రి ఆటోవర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.సంజీవరెడ్డి ద్వారా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. సోమవారం స్థానిక కంబాలచెరువు వద్దనున్న ఆయన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వాసంశెట్టి గంగాధర్ మాట్లాడుతూ, ఐఎన్‌టియుసితోనే తన ప్రస్థానం ప్రారంభమైందని, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు సారథ్యంలో, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ సలహాల మేరకు కార్మికులకు అండగా నిలబడి వారి హక్కుల పరిరక్షణకు ఉద్యమాలు చేశానని తెలిపారు. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ, సంజీవరెడ్డి స్వయంగా తనను హైదరాబాద్‌కు పిలిపించుకుని తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడిగా పనిచేయాలని సూచిస్తూ నియామక ఉత్తర్వులు ఇచ్చారని చెప్పారు. ఐఎన్‌టియుసి స్వతంత్ర సంస్థ అని, 95 సంవత్సరాల వయసులో కూడా సంజీవరెడ్డి కార్మికుల పక్షాన ఐఎన్‌టియుసి ద్వారా పోరాటాలు చేస్తున్నారని గంగాధర్ పేర్కొన్నారు. గతంలో తాను ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సంస్థకు ఏ పార్టీతోనూ సంబంధం లేదని, కేవలం కార్మికులకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేస్తూ వారికి అండగా నిలబడటమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఐఎన్‌టియుసికి, కాంగ్రెస్ పార్టీకి మధ్య చాలా అంతరం ఉందని, దీనిపైనే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కమిటీ వేసి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారని




తెలిపారు. కార్మిక సంఘాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో, లారీ, మోటారు వర్కర్లకు అండగా నిలబడి ఐఎన్‌టియుసికి పూర్వవైభవం తెస్తామని గంగాధర్ ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ నాయకత్వంలోనే తాను పనిచేస్తానని వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర నాయకత్వానికి తెలియజేశానని ఆయన వివరించారు. ప్రస్తుతం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఫిట్‌నెస్ పరీక్షకు ఎదురవుతున్న ఆటంకాలను తొలగించడానికి త్వరలోనే అధికారులను కలిసి విన్నవిస్తామని పేర్కొన్నారు. ఫిట్‌నెస్ పరీక్షను ప్రైవేటు సంస్థకు అప్పగించడం వల్ల ఆటో, లారీ, ఇతర వాహనాల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వాహన మిత్ర పథకాన్ని అమలు చేసి ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు. అసంఘటిత కార్మికులు, సంఘటిత కార్మిక రంగాన్ని ప్రత్యేకించి వస్త్ర కార్మికులు, హోటల్ కార్మికుల సంక్షేమానికి పని చేస్తానని గంగాధర్ తెలిపారు. ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులను కలుపుకుని వెళ్తానని, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను కలిసి కార్మికుల పక్షాన వారి సమస్యలను వివరించి పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటానని చెప్పారు. ఐఎన్‌టియుసి ఉభయ రాష్ట్రాల సంయుక్త కార్యదర్శి నారాయణ రావు మాట్లాడుతూ, 1995లో ఐఎన్‌టియుసిలో చేరిన తాను జక్కంపూడి రామ్మోహనరావు, ఉండవల్లి అరుణ్‌కుమార్, వాసంశెట్టి గంగాధర్‌రావు వద్దనే ఓనమాలు నేర్చుకున్నానని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా గెయిల్, ఓఎన్‌జిసి, వేదాంత, కెయిన్ ఎనర్జీ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు, ఇతర రాయితీలు ఇప్పించేందుకు యూనియన్ ద్వారా కృషి చేశానని చెప్పారు. వాసంశెట్టి గంగాధర్ ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడిగా నియమితులవ్వడం శుభ పరిణామమని ఆయన అభివర్ణించారు.

మరో కార్మిక నాయకుడు లోడ అప్పారావు మాట్లాడుతూ, ఐఎన్‌టియుసి ద్వారా ఐదు అగ్రిమెంట్లు చేశానని, కార్మికులకు మెరుగైన వేతనాలు ఇప్పించేందుకు పనిచేశానని వివరించారు. వాసంశెట్టి గంగాధర్‌కు ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడిగా అవకాశం రావడం సంతోషకరమని అన్నారు. ఈ సమావేశంలో కోస్టల్ పేపర్స్, ఓఎన్‌జిసి పెట్రోలియం ఎంప్లాయీస్ యూనియన్, క్వారీ లారీ యూనియన్, రాజమండ్రి ఆటోవర్కర్స్, గోదావరి ట్రాన్స్‌పోర్ట్, నేషనల్ మోటార్ వర్కర్స్ యూనియన్, యూనో సాల్ట్ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఐఎన్‌టియుసి నూతన అధ్యక్షుడిగా నియమితులైన గంగాధర్‌కు వారు అభినందనలు తెలిపారు.

## శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో "జీల్" ప్రాంగణ ఎంపిక నిర్వహణ





భీమవరం:మార్చి 25 పలనాడు జ్యోతి జువ్వలపాలెం రోడ్, భీమవరం శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో "జీల్" కంపెనీ వారు ప్రాంగణ ఎంపిక నిర్వహించారు అని కళాశాల డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ.అనురాధ మాట్లాడుతూ, జీనత్ ఇంగ్లీష్ అకాడమీ ఆఫ్ లాంగ్వేజ్ (జీల్) కంపెనీ వారు తమ కళాశాలకు వచ్చి ప్రాంగణ ఎంపిక నిర్వహించారని, ఈ ప్రాంగణ ఎంపికలకు వెస్ట్ గోదావరి మరియు కృష్ణా జిల్లాల నుంచి ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు ప్రాంగణ ఎపికలకు 177 మంది ఆదిత్య విద్యార్థులకు ప్రాంగణ ఎంపిక నిర్వహించగా అందులో 102 మంది ఆదిత్య విద్యార్థులు ఎంపికయ్యారని, ఎంపికైన విద్యార్థులకి వార్షిక ఆదాయం రూ.2,40,000/- అని తెలియజేశారు, అనంతరం ప్రాంగణ ఎంపిక నిర్వహించిన జిల్ కంపెనీ %ఎ=% టీం కి కృతజ్ఞతలు తెలియజేసారు.ప్రాంగణ ఎంపిక నిర్వహించడానికి సహకరించిన ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డా. నల్లమిల్లి సుగుణరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డా. బి ఈ వి ఎల్ నాయుడు, ప్లేసెమెంట్ కో ఆర్డినేటర్స్ కి మరియు ప్లేసెమెంట్ ఆఫీసర్స్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మావుళ్ళు,ప్లేసెమెంట్ ఆఫీసర్ బ్రహ్మం, కళాశాల ఏ.ఓ.జయ కుమార్ మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఆంధ్ర నాట్యోత్సవం

### ఘనంగా నటరాజ రామకృష్ణ102 వ జయంతి వేడుకలు



రాజమహేంద్రవరం జిల్లా: మార్చి 25 పలనాడు జ్యోతి :నాట్యకళా పితామహుడు, పద్మశ్రీ నటరాజ రామకృష్ణ102 వ జయంతి నాట్యోత్సవంలో భాగంగా ప్రకాశ్ నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలులో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సప్పాయశోదా కృష్ణ శిష్య బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శన అలరించింది.20 మంది నర్తించారు.సప్పా వంశంలో నాలుగో తరం కళాకారిణులు చిరంజీవి సప్పా జయశివ దుర్గా జాహ్నవి,షణ్ముఖి వరప్రసాదిని బృందం నర్తించిన అంశాలు ఆకట్టుకున్నాయి.అనంతరం డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ నవ్యశ్రీ, దివ్యశ్రీ, శ్రీమతి లక్ష్మీ సుందరి,గౌరీప్రియ, భాను దుర్గ,నయనిక,చంద్రకళ తదితర 25 మంది ఆలయ నృత్యంలోని పుష్పాంజలి, వినాయక స్తోత్రం, పంచముఖ లింగ,పంచభూత నర్తనాలు,శ్రీశైలశబ్దం,హాలాహలధారి వంటి పలు ప్రాచీన ఆలయ నృత్యాలు రసరమ్యంగా ప్రదర్శించారు.వారు నర్తించిన అంశాలు నాట్య పండితులు సప్పా దుర్గాప్రసాద్ పాండిత్యాన్ని ప్రస్ఫుటం చేశాయి.ఉదయంనుచి రాత్రివరకు సుమారు 100 మంది నృత్యాంజలిగా ఈ నృత్యంలో పాల్గొన్నారు.అతిధుల చేతుల మీదుగా అందరికీ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి సత్కరించారు.ముగింపు సభలో జక్కంపూడి విజయలక్ష్మి,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు,సి.సి.సి.చానెల్ ఎం.డి.పంతం కొండలరావు,తుమ్మిడి రామ్ కుమార్,దాట్లవెంకటపతిరాజు, ,భాస్కరరామ్,పవనగిరి స్వామి,మంతెన కేశవరాజు,పి.వి.ఎస్.కృష్ణా రావు, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు,చావలి రాజేశ్వరరావు, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు వి.వి.ఎస్. కృష్ణకుమార్, పి.బి.వి. సంజీవరావు,మల్లెమొగ్గల గోపాలరావు,డి.శ్రీనివాస్,భాస్కరమూర్తి,సప్పా దేవి తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన వర్గాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

బాపట్ల మార్చి 25 పలనాడు జ్యోతి బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం స్థానిక పంచాయతీ ఆఫీస్ నందు జరిగిన గ్రామసభలో స్థానిక బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా (పీఎం అజయ్,) ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం తాలూకు 5 లక్షల రూపాయల జీవనోపాది సబ్సిడీ రుణాలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం గురించి వారు మాట్లాడుతూ ఏపీ షెడ్యూల్ కాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ,ఎస్, సీ, సీ, ఎఫ్‌సి )ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన ( పీఎం, ఏ,జె,ఏ,వై ) పథకం ప్రభుత్వ అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా వెనుకబడిన మహిళా సంఘాల్లోని ఎస్సీ కుటుంబాలకు జీవనోపాధిని మెరుగుపరిచి కుటుంబఆదాయం నెలకు 10,000 మించే విధంగా ప్రోత్స హించి ప్రతి మహిళా లక్షాధికారిని చేయడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన ధ్యేయమని ఈ పథకం 50% సబ్సిడీ ద్వారా చిల్లర కొట్టు నిమిత్తం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఇందులో 50000 ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ 40,000 రాష్ట్రీయ పేదరిక నిర్మూలన సంస్థ నుండి ఉన్నతి నుండి రుణం గాను 10000 లబ్దిదారిని మార్జిన్ మనీ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందనీ వివరించారు. వీరిని రుణంతో సరిపెట్టు కోకుండా వీరు తయారు చేసిన వస్తువులను ఓఎన్డిసి యాప్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకునే విధంగా ప్రభుత్వం



మల్టీ మిలియన్ కంపెనీలతో మహిళా దినోత్సవం రోజు అగ్రిమెంట్ చేసుకుందని ప్రతి మహిళను పారిశ్రామికముగా వ్యాపార రంగాల్లో ముందుండే విధంగా చూడటమే లక్ష్యంగా అనేక శిక్షణలు రుణ వసతులు కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల నుండి పుచ్చుకొని లక్షాధికారి కావాలనే ప్రభుత్వకల నిజం చేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో. జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,ఏపూరి భూపతిరావు, పార్లమెంటు బూత్ నెంబర్ నక్కల వెంకటస్వామి రామరాజు, చిలక సురేంద్ర గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ, ఏ .పి.ఎం శ్రీనివాసరెడ్డి సీసీలు శివ కోటేశ్వరావు, రాఘువ, వివో ఎల్ శాలిని, శ్రీలక్ష్మి, మేరి కమల, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకుల అందజేత

చల్లపల్లి (కృష్ణా) : మార్చి 25 పలనాడు జ్యోతి నిరాదరణకు గురై వఅద్ధాశ్రమంలో ఆదరణ పొందుతున్న వఅద్ధులకు తమవంతు సహాయ సహకారాలు అందించేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని చల్లపల్లి జడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి కోరారు. రాజులపాటి నాంచారయ్య (ప్రథమ వర్ధంతి), నాంచారమ్మ దంపతుల జ్ఞాపకార్ధం స్థానిక పార్వతమ్మ తోటలోని ఆదరణ వఅద్ధాశ్రమంలో ఆదరణ వఅద్ధాశ్రమంలో సోమవారం రాజులపాటి కళ్యాణి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎపి ప్రెసిడెంట్ రాజులపాటి శివ, వారి తనయులు పండు, మణిలత కలిసి 15 రకాల వంటకాలతో వఅద్ధులకు విందు భోజనం పెట్టారు. ఎవరెవరికి ఏమేమి కావాలో ముందుగానే వివరాలు సేకరించి స్వయంగా తయారుచేసి అందరికీ ఆప్యాయంగా వడ్డించారు. అంతేకాకుండా ఒక నెలకు సరిపడా రూ.10వేలు విలువ చేసే నిత్యవసర సరుకులను అందజేశారు.కార్యక్రమంలో రాజులపాటి బద్రి తదితరులు ఉన్నారు.



# పోక్సో యాక్ట్ కేసులో నలుగురు ముద్దాయి లకు జీవితకాల శిక్ష విధించిన కేసులో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు అందించిన - జిల్లా ఎస్పీ

ఏలూరు, మార్చి 25 పలనాడు జ్యోతి: ఏలూరు జిల్లా,తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మైనర్ బాలిక పై అత్యాచారం, హత్య కేసులో ఏలూరు పోక్సో యాక్ట్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి నలుగురు ముద్దాయిలకు జీవితకాల శిక్ష విధించిన కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు ప్రతిభా పురస్కారాలను జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ అందజేశారు. గుంటుపల్లి గుహలు, జీలకర్రగూడెం గ్రామం, తడికలపూడి మండలం 2019 ఫిబ్రవరి 24వ తేదీ ఉదయం 11 గంటలకు మృతురాలు, ఆమె ప్రియుడు ఖాళీసమయాన్ని గడపడానికి గుంటుపల్లి గుహల గుట్టల వెనుకకు వెళ్ళగా, వారు దారి తప్పినట్లు మృతురాలు, ఆమె బాయ్ ఫ్రెండ్ ఏకాంత ప్రదేశంలో ఖాళీ సమయాన్ని గడుపుతుండగా నిందుతుడు డబ్బు ఇవ్వాలని ఇద్దరిని డిమాండ్ చేశాడు. లేకపోతే చంపేస్తానని బెదిరించాడు. కానీ, మృతుడి ప్రియుడు ప్రతిఘటించి జుట్టుపట్టుకుని ఎదిరించాడు. దీనిపై కోపోద్రిక్తుడై నిందుతుడు మృతుడి ప్రియుడిని దుంగ (కర్ర) తో కొట్టాడు. అది గమనించిన ఇతర ముద్దాయిలు సహకరించినట్లు దానిపై తడికలపూడి పోలీసు స్టేషన్లో కేసు నమోధుచేసినట్లు అప్పటి చింతలపూడి ఇన్స్పెక్టర్ యు.జె విల్సన్, పి.రాజేష్ ఇన్స్పెక్టర్ ధర్యాప్తును పూర్తి చేసి చార్జ్ షీట్ ను కోర్టులో ఫైల్ చేశారు. జంగారెడ్డిగూడెం డిఎస్పి యు. రవిచంద్ర, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, భీమడోలు ఇన్స్పెక్టర్ యు.జె విల్సన్, జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ బి.కృష్ణ బాబు, తడికలపూడి ఎస్సై బి చెన్నారావు, టి. నర్సాపురం ఎస్సై ఎం. జయబాబు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏలూరు,ఇంచార్జ్ కోర్టు మోనిటరింగ్ సెల్ ఎం.సుబ్బారావు, తడికలపూడి కోర్టు కానిస్టేబుల్ కెపివి డివన్ కొండల్ రావు, కోర్ట్ మోనిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ ఎం శ్రీనివాస్ 1838, మహిళా హెడ్ కానిస్టేబుల్ 367 ఎం వెంకట రమణ ,ఈ




కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్.సూర్యచంద్రరావు, ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్.ఎస్. ఎస్.శేఖర్, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్, పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు. రవిచంద్ర, డిటిసి డీఎస్పీ ప్రసాదరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా, ఎస్ఐ రాజా రెడ్డి, ఐటీ కోర్ ఇన్చార్జి నరేంద్ర, అన్ని పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# విద్యుత్ బస్సులను ఆర్టీసీకే ఇవ్వాలి

గుంటూరు :పలనాడు జ్యోతి: విద్యుత్ బస్సులు ఆర్టీసీకే ఇవ్వాలని, మోటారు రవాణా చట్టంలో మార్పులను నిలిపివేయాలని, మోటారు రవాణా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని, కార్మిక చట్టాల్లో చేస్తున్న మార్పులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఢిల్లీలో నిర్వహించిన ప్రదర్శనకు మద్దతుగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ బస్‌స్టేషన్‌లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ఆర్టీసీలకు నేరుగా ఇవ్వకుండా ప్రైవేటు సంస్థల ద్వారా ఇవ్వడం అంటే ఆర్టీసీని దొడ్డిదారిన ప్రైవేటీకరణ చేయడమేనన్నారు. ఆర్టీసీలో నైపుణ్యం కలిగిన సిబ్బంది యాజమాన్యం ఉన్నారని, విద్యుత్ బస్సులను ఆర్టీసీలకు నేరుగా ఇస్తే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. మోటారు రవాణా చట్టంలో చేస్తున్న మార్పుల కారణంగా ప్రైవేటు రవాణా పెద్ద ఎత్తున పెరిగి ఆర్టీసీలు నష్టపోయే పరిస్థితి వస్తుందని, కావున ఆర్టీసీలను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసే విధంగా రవాణా చట్టాల్ని మార్పు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ల పేరుతో కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా సమూలంగా మార్చి వేస్తున్నారని భవిష్యత్తులో కార్మికులు తమకోసం యూనియన్ పెట్టుకోవడం కూడా సాధ్యం కాదని తెలిపారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి



టీవీజీ రవిశంకర్ మాట్లాడుతూ గుంటూరు 2 డిపోకు 100 విద్యుత్ బస్సులు కేటాయించినట్టుగా ప్రకటనలు వస్తున్నాయని, దీనివలన గుంటూరు 2 డిపో ఉద్యోగులు ఇతర డిపోలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని, కనుక ఈ విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్టీసీ ఉద్యోగులనే చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో నియామకాలు చేపట్టాలని కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, 2023 పి ఆర్‌సిని ఇవ్వాలని, బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఆర్.శ్రీనివాసరావు, జి.నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

# అన్నం కూడా తినలేకపోతున్నాం..!

తాడేపల్లి,పలనాడు జ్యోతి: తాడేపల్లి రూరల్ : రూ.కోటితో సొంత ఇంటి కల నెరవేర్చుకున్నామన్న ఆనందం క్షణాల్లో ఆవిరైపోయిందని తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బైపాస్ రోడ్‌లోని విఆర్ అపార్ట్మెంట్స్, మణిపాల్ ఆసుపత్రి, సుందరయ్య నగర్ కట్ట ప్రాంతాల్లో రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ముఖ్యంగా సుందరయ్య నగర్ ప్రాంతంలో ఇళ్లల్లోనే సెప్టిక్ ట్యాంక్ మాదిరి మురుగునీటి కోసం ప్రత్యేకంగా గుంతలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోయారు. అద్దెల ద్వారా వచ్చిన ఆదాయం మురుగునీరు ఎత్తిపోసుకోవటానికి సరిపోతోందన్నారు. మురుగు నీరు ఇళ్లమధ్య పెద్ద ఎత్తున పేరుకుపోయి దుర్వాసన వస్తోందని, అన్నం కూడా తినలేకపోతున్నామని వాపోయారు. విజయవాడ నగరంలో ఉన్న ఆస్తులు అమ్ముకొని ప్రశాంతంగా ఉందామని, ఇక్కడికొస్తే కలలన్నీ కల్లలయ్యాయని చెప్పారు. భూగర్భ జలాలు సైతం నల్లగా వస్తున్నాయని, మున్సిపాలిటీకి అన్ని రకాల ఛార్జీలు చెల్లించిన తమకు తిప్పలు తప్పడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధు మాట్లాడుతూ రాజధాని అమరావతికి ముఖద్వారంగా ఉన్న తాడేపల్లిలో ఉన్న ఇబ్బందులు చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. డ్రెయినేజీ సమస్య పరిష్కారం కోసం అన్ని పార్టీలూ ముందుకు రావాలని, ప్రజలు సైతం తమ పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వాలని, స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి లోకేష్‌ను కదుద్దామని చెప్పారు. ఇదిలా ఉండగా డ్రెయినేజీ సమస్య పరిష్కారం కోసం సాగే కార్యక్రమాల్లో తాము భాగస్వాములు అవుతామని తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని విఆర్ అపార్ట్మెంట్ వాసులు చెప్పారు. అపార్టుమెంటులోని వారితో బిఎస్సి శివారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించగా మధు మాట్లాడుతూ తాడేపల్లిలో తీవ్ర సమస్యగా ఉన్న మురుగు, తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి లోకేష్ అపార్ట్మెంట్ వాసులకు హామీనిచ్చి సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. ఇదిలా ఉండగా గుండిమెడ గ్రామంలోనూ ప్రజాసంఘాల నాయకులతో కలిసి మధు పర్యటించారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేనందున ఎక్కడి మురుగునీరు అక్కడే నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. గ్రీన్ పార్క్ వద్ద డ్రెయినేజీ పొంగి, పొలాలలో పారుతుండడం వల్ల



పొలాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. విలీన గ్రామాల్లో పన్నులు పెంచిన అధికారులు పారిశుధ్యాన్ని మాత్రం విస్మరించారని అన్నారు. మురుగు నీరు బయటకు పోయే దారి లేక ఎక్కడిక్కడే నిలిచి దుర్వాసనతోపాటు దోమలు వ్యాపించి జనం రోగాలబారిన పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం చెబుతున్న స్వచ్ఛత ఇక్కడ కనిపించడం లేదని విమర్శించారు. కార్యక్రమాల్లో ఎమ్‌టిఎంసి మురుగు నివారణ కమిటీ నాయకులు జొన్నవిత్తుల శేషయ్య, వై.నేతాజీ, బి.వెంకటేశ్వర్లు, జొన్న శివశంకరరావు, పి.కృష్ణ, కె.కరుణాకర్‌రావు, వి.దుర్గారావు, ప్రభాకర్, సిహెచ్ భుజంగరావు, డివి భాస్కర్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, బాష, ఎస్.గిరిజ, డి.వెంకటరెడ్డి, వై.బర్నబాస్, సి.శివరామిరెడ్డి, నాగపోగు విజయరాజు, బి.సంసోను, వి.భారతి, విఆర్ అపార్ట్మెంట్ వాసులు ఎం.బోస్ రెడ్డి, బి.నాగిరెడ్డి, లక్ష్మణరావు, సుబ్బారావు, రమణ రాజు, డి.ఉమామహేశ్వరరావు, వెంకటరమణ పాల్గొన్నారు.

# మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏపీఎంను సస్పెండ్ చేయాలి

బనగానపల్లె (నంద్యాల) :పలనాడు జ్యోతి: పొదుపు మహిళలు మహిళా వివో ఎ ల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న బనగానపల్లె డి ఆర్ డి ఏ వెలుగు ఏపిఎం శ్రీనివాసులను సస్పెండ్ చేయాలని వివోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని డిఆర్డిఏ వెలుగు కార్యాలయం ముందు పొదుపు మహిళలు, వివోఏ లు సిఐటియు ఆధ్వర్యంలో ఏపీఎం శ్రీనివాసులను సస్పెండ్ చేయాలని, వివో ఏల అక్రమ తొలగింపులను ఆపాలని ధర్నా నిర్వహించారు. డి ఆర్ డి ఏ వెలుగు జిల్లా పిడి శ్రీధర్ రెడ్డి ధర్నా వద్దకు వచ్చి ఏపీఎంపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని, వివో ఎ ల తొలగింపు పై విచారణ చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వివోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ బనగానపల్లె ఏపిఎం శ్రీనివాసులు పొదుపు మహిళలు, మహిళ వివోఏల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మహిళల కార్యాలయంలో పనిచేసే అధికారులు మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాల్సింది పోయి అసభ్యంగా ప్రవర్తిస్తూ వెకిలి చేష్టలు చేస్తున్నారని తెలిపారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏపిఎం కు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వత్తాసు పలకడం దారుణం అన్నారు. పొదుపు మహిళలు, మహిళా వివో ఏల అప్పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఏపీఎం శ్రీనివాసులను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామ ఐక్య సంఘాలలో ఎలాంటి తీర్మానాలు లేకుండా, గ్రామ ఐక్య సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మండల సమైక్య లో తీర్మానం చేసి ఏపీఎం వివోఏలను అక్రమంగా తొలగిస్తున్నారని విమర్శించారు. నిబంధనలకు నీళ్లు వదిలి వివో ఏ లను అక్రమంగా తొలగిస్తున్నారని తెలిపారు. అక్రమంగా తొలగించిన వివోఏలను వెంటనే విధుల్లోనికి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



పొదుపు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏపీఎంపై జిల్లా అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, అక్రమంగా వివోఏలను తొలగిస్తున్నారని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏపీఎంకు జిల్లా అధికారులు వత్తాసు పలకడం సమంజసం కాదన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఏపీఎంను విధులు నుండి తొలగించి అక్రమంగా తొలగించిన వారిని తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, వివో ఏల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోమన్న తిరుపతయ్య బనగానపల్లె డివిజన్ ప్రధాన కార్యదర్శి జే వి సుబ్బయ్య, సిఐటియు నాయకులు, వివోఏలు గౌసియా, కుమారి, మధు ,సాయి, నాగలక్ష్మి వివో ఏలు, గ్రామైక్య సంఘం లీడర్లు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి

## పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 18 అర్జీల స్వీకరణ.





పశ్చిమగోదావరి జిల్లా :మార్చి 25 పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటిపూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణచర్యలుచేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమములో జిల్లా ఎస్పీ మొత్తం 18 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీమతి అహ్మదున్నీషా మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు





రేపల్లె మార్చి 25 పలనాడు జ్యోతి: రేపల్లె రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ జన్మదిన సందర్భంగా ఆముదాలపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు రేపల్లె పట్టణమున మంత్రి అనగాని స్వగృహం నందు గజమాలతో సత్కరించి శివ ప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మరకా ముసలయ్య, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ, నాయుడు నరసింహామూర్తి, కార్యకర్తలు తదితరులు

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్

అంబేద్కర్ కోనసీమ జిల్లా :మార్చి 25 పలనాడు జ్యోతి: రావులపాలెంలో తల్లిదండ్రులను గౌరవించాలి అనే సంప్రదాయాన్ని విద్యార్థులకు అవగాహన కలిగే కార్యక్రమం ఫ్యామిలీ ఫెస్ట్ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జరిగింది. పాఠశాలప్రధానోపాధ్యాయులు జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి కాళ్ళు కడిగి తమకు తల్లిదండ్రులపై ఉన్న గౌరవాన్ని వ్యక్తపరిచారు.నాణ్యమైన విద్యతో పాటు పిల్లలు నైతిక విలువలు నేర్పటంలో శ్రీ చైతన్య పాఠశాల ఎల్లప్పుడు కృషి చేస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ




సందర్భంగామాట్లాడారు.విద్యార్థులకు తల్లిదండ్రులపైన పెద్దల పైన గౌరవం పెంపొందించాలని ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలోఅకాడమిక్ డీన్ కె.ప్రసాద్ ,సి ఇంఛార్జ్ వై ఎస్ యన్ మూర్తి,టెన్త్ఇంఛార్జ్సతీష్,ప్రైమరీ ఇంచార్జి కుమారీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జి రాజేశ్వరి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసిన వారిని కఠినంగా శిక్షించండి.

రాజమహేంద్రవరంమార్చి 25పలనాడు జ్యోతి: జిల్లా గోపాలపురం నియోజకవర్గం లోని నల్లజర్ల మండలం దూబచర్ గ్రామంలో గాంధీ కాలని లో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తూర్పుగోదావరి బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దున్న సుమన్ బాబు అన్నారు ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేయటం ఏంటి అనేదానిపై పూర్తిగా నిజ నిజాలను బయటపెట్టే విధంగా దర్యాప్తు చేయాలి అని అన్నారు దేశంలో బడుగు బలహీన వర్గాలే కాకుండా అన్ని కులాలు కూడా అంబేద్కర్ ని ఆరాధిస్తున్నారు ఇలాంటి సందర్భాల్లో మరి చెప్పులు దండ వేయటం సమాజంలో సిగ్గు చేటు అని ప్రభుత్వాలు ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని చట్టాలు కూడా విగ్రహాల జోలికి వస్తే చాలా తీవ్ర పరిణామాలు ఉండేలా చట్టాల సవరణలు చేయాలని విగ్రహానికి చెప్పులు దండ వేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని అన్నారు.



# పెద్దాపురం మరిడమ్మ వారి హుండి లెక్కింపు

మార్చి 25 పలనాడు జ్యోతి: మరిడమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర కుమార్, సహాయ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు చేపట్టారు. 97 రోజులకు గాను అమ్మవారికి వివిధ సేవల రూపంలో రూ. 4,61,845, అన్నదాన హుండి ద్వారా రూ. 43,069 ఆదాయం లభించినట్లు ఆలయ పరిపాలన అధికారిని సహాయ కమిషనర్ కే విజయలక్ష్మి తెలిపారు. హుండీల ఆదాయంతో భక్తుల విరాళాలు తో ఆలయాభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అర్చకులు విజయ్, నాని, వేద పండితులు భక్తులు పాల్గొన్నారు.



పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
RNI. No. APTEL/2023/86199


# సంపాదకీయం

## భయం నుంచే కోపం!

కోపం, క్రోధం, ఆగ్రహం- భయం-అన్నీ ఒక్కటే. కోపం తాటాకు మంటలా క్షణికం అయితే, క్రోధం చింతనిప్పులా తీవ్రతరం దీర్ఘకాలికం అని చెబుతారు. మనిషన్న తర్వాత కోపం సహజం. కానీ, అది క్రోధంగా మారకూడదు. ఈ క్రోధం ఎదుటివారిని ఎంతవరకూ కాలుస్తుందో తెలియదు కానీ, తనను మాత్రం తక్షణం కాలుస్తుంది. విచక్షణ కోల్పోయేలా చేస్తుంది. ఓ సింహం తన కంటబడిన కోతిని వెంటాడుతుంది. అది ప్రాణ భీతితో ఎత్తైన చెట్టు ఎక్కింది. కోతి తప్పించుకుందన్న అక్కసు, ఆక్రోశంతో ఊగిపోయిన సింహం పట్టలేని క్రోధంతో ఆ చెట్టును కూల్చేస్తుంది. అది కాస్తా తనమీదే పడటంతో ఆ చెట్టుకింద పడి సింహం చచ్చిపోతుంది. అందుకే 'తన కోపమే తన శత్రువు' అంటారు. 'విచక్షణా జ్యోతి కోపమనే సుడిగాలికి కొండెక్కుతుంది' అన్న అమెరికన్ తత్వవేత్త రాబర్ట్ ఇంగర్ సాల్ మాట అక్షర సత్యం. ఎర్రగా కాలిన నిప్పు కణికలను ఎవరిపైనైనా విసరాలనుకుంటే ముందు మన చెయ్యి కాలుతుందన్న విషయం మర్చిపోకూడదు. కోపం భయం మధ్య సంబంధం చాలా సంక్లిష్టమైనది సహజమైనది. అది లింగవివక్షనూ వదిలిపెట్టలేదు. తత్వవేత్త మార్తా నస్బామ్ 'యాంగర్ అండ్ ఫర్గివ్‌నెస్'లో రాసినట్లుగా 'మగ' అనే లేబుల్ వేయబడిన శిశువు ఏడుపు సాధారణంగా కోపంగా వున్నట్లు అర్థం చేసుకుంటారు. కానీ ఏడుస్తున్న ఆడపిల్ల 'భయం'తో ఏడుస్తున్నట్లుగా పరిగణించబడుతుంది. ఇక్కడ ఏడుస్తున్న చర్య ఒక్కటే. వివరణ మాత్రం లింగపరమైనది. కోపంగా వున్న స్త్రీ ఉన్మాదంగా వుంటుంది. ఆమెలో ఏదో తప్పు వుంది. అదే కోపంగా వున్న పురుషుడు వీరుడు. ఈ వివక్ష సమాజ దృక్కోణంలోనే కాదు, కోపం వ్యక్తీకరణలోనూ వేళ్లూనుకుంది.

కోపం, పగ, ద్వేషం వంటి వాటిని బలమైన అంశాలుగా సినిమాల్లో, కథలు, పురాణాల్లో చూస్తాం. అన్యాయాన్ని సరిచేయడం, న్యాయాన్ని పరిరక్షించడం ఒక భాగం. అయితే, పగ తీర్చుకోవడం అనేది ధైర్యానికి సూచిక అనుకుంటారుగానీ, వాస్తవానికది భయానికి ప్రతీక. తన సోదరికి జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న రావణుడి ప్రయత్నం లంక నాశనానికి కారణమైంది. 'ప్రతి మనిషిలోనూ 160 రకాల భయాలుంటాయి' అంటాడు మనస్తత్వ శాస్త్ర పితామహుడు సిగ్మండ్ ఫ్రాయిడ్. ఏదోక విషయంలో అతిగా భయపడేవాళ్లే ఎక్కువ కోప్పడతారన్నది నిరూపితమైన అంశం. ఔరంగజేబు అప్పుడెప్పుడో ఏదో చేశాడని, ఇప్పుడు పగ తీర్చుకోవాలనుకోవడం, ఆతని సమాధి తవ్వేయాలనుకోవడం అంటే భయం వల్ల కాక మరేమిటి? దేశ జనాభాలో మైనారిటీగా వున్న ముస్లిం, మైనారిటీల పట్ల అంత భయం ఎందుకు? చేతగానితనాన్ని, అసమర్థతని కప్పిపుచ్చుకోడానికి ప్రజల దృష్టి మళ్లించడానికి భయంతో చేస్తున్న ఎదురుదాడి తప్ప మరోటి కాదు.

నెల్సన్ మండేలా తన జీవితమంతా నిర్బంధంలోనే గడిపారు. ఆయన బయటికి వచ్చిన తర్వాత దీనికి కారణమైన వారిపై తప్పుడు కేసులు పెట్టి, పగ తీర్చుకునే ప్రయత్నం చేయలేదు. దానికి ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, దాని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. అందువల్లే ఆయన ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకున్నారు. గాంధీ హిందూ మతానికి ఏదో ద్రోహం చేశాడన్న పేరుతో గాడ్సే ఆయన్ని కాల్చి చంపాడు. నిజానికి మత ఘర్షణల చిచ్చు నుంచి భారతదేశాన్ని కాపాడినందుకు ఆయనంటే వాళ్లకి భయం. కోపం, పగ, ద్వేషం నుంచి మానవత్వ విలువలు పెరగవు. కోపం మానవత్వాన్ని హరిస్తుంది. విచక్షణ మందగిస్తుంది. అప్పుడిక మనిషి పశుప్రాయుడే. ఇదొక ఆటవిక లక్షణం మాత్రమే. ఈ తరహా జంతు లక్షణాలను గొప్పగా చిత్రీకరించుకొని సినిమాల్లోనే కాకుండా జీవితంలో కూడా ఆ కోపం ప్రదర్శించకపోతే నువ్వేదో చేతగాని వాడనుకుంటారేమోనన్న భయం. కోపం యొక్క గుండె తరచుగా ప్రతీకారాన్ని కోరుకుంటుంది' అంటారు నస్బామ్. ఈ మానవ బలహీనతను తమ రాజకీయ ప్రయోజనాలకు రెచ్చగొట్టి వాడుకోజూసే వారిలో మానవత్వం వుంటుందా? వారిని నాగరికులుగా పరిగణించగలమా?

## విద్యార్థుల కోసం ఆధార్ సెంటర్ ఏర్పాటు ఎంపీడీవో



విడవలూరు (పలనాడు జ్యోతి) మార్చి 25 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం ముదివర్తి గ్రామం లో ఎస్టి కాలనీ ఎలిమెంటరీ స్కూల్ నందు నందు ఆధార్ సెంటర్ ను 25 26 27 28 తేదీల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అధికారి పి నగేష్ కుమారి మంగళవారం ప్రకటన తెలిపారు కావున పాఠశాల మరియు అంగన్వాడి పిల్లలు ఆధార్ నమోదు, జరుగు తుందని ఫోన్ నెంబర్ లింకింగ్, చిరునామా మార్పులు, వేలు ముద్రలు అప్డేట్ చేసుకోవాలని కోరారు

# మనసులో మాట

## మానసిక రుగ్మతలకు రంగస్థలమే మందు



"రంగస్థలమంటే... వినోద, విజ్ఞానాల మేళవింపు మాత్రమే కాదు. కొన్ని రకాల మానసిక రుగ్మతలను మాయం చేసే మంత్ర దండం కూడా" అని అంటారు రంగస్థల దర్శకురాలు పల్లవి బానోతు. ఇప్పుడు ఆమె 'ఎక్స్‌ప్రెస్సివ్ ఆర్ట్ థెరపీ' అనే పద్ధతిని తెలుగు నాటకరంగానికి పరిచయం చేస్తున్నారు. రంగస్థల దర్శకురాలిగా అరుదైన పాత్రలో ఒదిగిన ఆమె తన నాటకరంగ విశేషాలను నవ్యతో పంచుకున్నారు.


ఇంజనీరింగ్ అయిపోయిన వెంటనే ఒక కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. వారంలో ఐదురోజులు ఆఫీసు, వీకెండ్ హాలిడేస్. నెలతిరిగేప్పటికి ఖాతాలో జీతం జమవుతుంది...ఇంకేం జీవితం హాయిగా గడిచిపోతుందని నన్నుచూసిన వాళ్లంతా అనుకున్నారు. కానీ జీవితమంటే ఇంతేనా.! అనేది నా భావన. ఇంకేదైనా కొత్తగా చేయాలి అనిపించింది. అప్పుడే 'సమాహార' థియేటర్ వర్క్‌షాప్ గురించి తెలిసింది. రెండు నెలల పాటు రోజూ సాయంత్రాలు ఆ వర్క్‌షాపకు హాజరయ్యాను. అక్కడకి వెళుతున్నన్నాళ్లు నాలో ఏదో తెలియని సంతోషం. అప్పటివరకు నన్ను వెంటాడిన ఒత్తిడి, కుంగుబాటు వంటివి నాకు తెలియకుండానే మాయమయ్యాయి. చిన్నప్పటి నుంచి నేనెన్నడూ వేదిక ఎక్కింది లేదు. అలాంటిది కొన్ని వందల మంది ప్రేక్షకుల ముందు... 'కలర్స్ ఆఫ్ లవ్' నాటకంలో తొలిసారిగా నటిస్తున్నప్పుడు... కలిగిన ఆనందం, అనుభూతి మాటల్లో వర్ణించలేనిది. అది నాకొక భిన్నమైన అనుభవం. మనది కాని పాత్రలో అభినయించడం వల్ల పొందే ఆత్మసంతృప్తి అత్యంత అమూల్యమైనదని గ్రహించాను. రంగస్థలం మీదే భవిష్యత్తు వెతుక్కోవాలని నిశ్చయించుకున్నాను. ఇంట్లోవాళ్లు వద్దన్నారు...తొలినాళ్లలో ఉద్యోగం చేస్తూనే, చాలా నాటకాల్లో వివిధ పాత్రలు పోషించాను. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నిర్వహించిన థియేటర్ ఫెస్టివల్‌లో ఒకసారి కేఎన్‌వై పతంజలి రాసిన 'రాజుగోరు', 'దెయ్యం ఆత్మకథ'... నాటకాల్లో ప్రధాన పాత్రలు పోషించాను. అదీ కేవలం పదిహేనురోజుల ప్రాక్టీసుతో.! జాన్‌బషీర్ దర్శకత్వంలోని 'అడ్వెంచర్స్ ఆఫ్ చిన్నారి' నాటకం రంగస్థల నటిగా నాకు మంచి పేరు తెచ్చింది. అప్పుడు నామీద నాకు మరింత నమ్మకం కుదిరింది. అప్పుడు ఉద్యోగం వదిలేసి నాటకరంగానికే పరిమితమవుతానని ఇంట్లో చెప్పాను. అందరి అమ్మానాన్నలకు మల్లే మా పెద్దలూ మొదట్లో అంగీకరించలేదు. అలా అని నేనూ పట్టువీడలేదు. చివరికి ఒక నాటకంలో నా నటన చూశాక, నాన్నకు నమ్మకం కలిగి 'నీకు నచ్చినట్టు చేయి' అన్నారు. ఇక అక్కడ నుంచి నేను వెనక్కి తిరిగి చూడలేదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ థియేటర్ ఆర్ట్స్‌లో ఎంఏలో చేరాను. అందులోనూ అమ్మాయిలు అంతగా చొరవచూపని 'డిజైన్ అండ్ డైరెక్షన్' కోర్సు తీసుకున్నాను. అదీ స్టీరియోటైప్ ఆలోచనలను బద్ధలు కొట్టాలనే సంకల్పంతోనే.! యూనివర్సిటీ వాతావరణం, మూడేళ్ల చదువు నా జీవితానికి ఒక కనువిప్పు అనే చెప్పాలి.

చిన్నారుల నాటకాలు...చదువుతూనే మరోవైపు పిల్లల కోసం ప్రత్యేకంగా థియేటర్ వర్క్‌షాప్ ప్రారంభించాను. ఒకటి కాదు, రెండు కాదు సుమారు నలభై శిక్షణా శిబిరాలు నిర్వహించాను. పిల్లలతో పనిచేయడంలో ఉన్న సంతోషం మరెందులోనూ దొరకదు. వాళ్లకు నేను రంగస్థల పాఠాలు చెప్పడమే కాదు, వాళ్ల నుంచి నేనూ చాలా నేర్చుకున్నాను. సినిమా రంగంలో దర్శకురాళ్ల సంఖ్య వేళ్లమీద లెక్కించవచ్చు. ఇక తెలుగు నాటకరంగంలో అయితే, అస్సలు కనిపించరు. అందుకు ఈ రంగంలోని ఆర్థిక అనిశ్చితి ఒక ప్రధాన కారణం కావచ్చు. రంగస్థల ఆధునిక సాంకేతిక అంశాలు, రంగాలంకరణ తదితర అన్నీ అంశాలపై నాకు అవగాహన ఉంది. కనుక నాటకాన్ని డైరెక్టు చేయడం నాకు మరింత సులువు. కానీ నన్ను నమ్మి అవకాశం ఇచ్చేది ఎవరు? పైగా నాటకమంటే కేవలం స్క్రిప్టు, నటీనటులు మాత్రమే కాదు.! అందుకు కొంత డబ్బూ అవసరమే.! అలాంటి సమయంలో సమాహార రత్నశేఖర్ నా ప్రతిభను నిరూపించుకోవడానికి అవకాశం ఇచ్చారు. ఆయన సహకారంతో ఇప్పటి వరకు పన్నెండు పిల్లల నాటకాలను డైరెక్టు చేశాను. అందులో 'ప్లాస్టిసైడ్', 'సిండ్రిల్లా సంగీత్' వంటి నాటకాలకు మంచి పేరొచ్చింది. నా ప్రతి నాటకంలో ఇతివృత్తం, సన్నివేశాలు, సంభాషణలు తదితర విషయాల రూపకల్పనలో పిల్లలను భాగస్వామ్యం చేస్తూ, వాళ్ల ఆలోచనలకు తగినట్టుగా నాటకాన్ని ప్రదర్శిస్తుంటాను. అదే నా ప్రత్యేకత.!

చిలీ దేశస్థురాలు దర్శకత్వంలో...'యాంటీ బాడీస్' పేరుతో ఆడవాళ్ల శరీరం చుట్టూ జరిగే రాజకీయాలు ఇతివృత్తంగా ఒక నాటకానికి దర్శకత్వం వహించాను. ఇందులో బాడీ షేమింగ్ దగ్గర నుంచి ఆరుబయట ఆడవాళ్లు సహజాతి సహజంగా ఎదుర్కొనే సమస్యలు అనేకం చర్చకు వస్తాయి.

# ఆయుష్

## కళ్లను కాపాడుకోండిలా..!



కళ్లకు వేడిగాలి తగలకుండా కళ్లద్దాలు ధరించాలి. దుమ్ము, ధూళి నుంచి రక్షణ కోసం ఇవి తప్పనిసరి. కళ్లు పఫ్ఫీగా ఉన్నా, దురద పెడుతున్నా గ్రీన్ టీ బ్యాగులను ఉపయోగించాలి. గ్రీన్ టీ బ్యాగులను కళ్లపై పెట్టుకుంటే అసౌకర్యం తగ్గుతుంది. టీ బ్యాగులను ముందుగా నీళ్లలో పెట్టాలి. తరువాత పావుగంట పాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. టీ బ్యాగులు చల్లబడిన తరువాత కళ్లపై పదినిమిషాలు పెట్టుకోవాలి. కీర దోసను ముక్కలుగా కట్ చేసి కళ్లపై పెట్టుకున్నా కళ్లు రీఫ్రెష్ అవుతాయి. కళ్ల దగ్గర, కను బొమ్మల ప్రాంతంలో చేతి వేళ్లతో నెమ్మదిగా మర్దన చేసినా ఫలితం ఉంటుంది. సరైన నిద్ర లేకపోతే దాని ప్రభావం కళ్లపై కనిపిస్తుంది. అందుకే కనీసం ఏడు నుంచి తొమ్మిది గంటల పాటు నిద్ర ఉండేలా చూసుకోవాలి. పడుకునే ముందు ఫోన్ చూడటం మానేయాలి. కంప్యూటర్‌పై పనిచేసే వాళ్లు మధ్య మధ్యలో బ్రేక్ తీసుకోవాలి. కొద్దిసేపు కళ్లు మూసుకోవడం ద్వారా కంటిపై పడే ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. కళ్లు మంటగా ఉన్నా, ఇరిటేషన్ వస్తున్నా కాటన్ గుడ్డను చల్లటి నీటిలో ముంచి కళ్లపై పెట్టుకోవాలి. ఇలా చేయడం వల్ల కళ్ల అలసట కూడా తగ్గిపోతుంది.

## బొప్పాయితో నిగారింపు!



వేసవిలో చర్మసౌందర్యాన్ని కాపాడుకోవడానికి, నిగారింపును పెంచుకోవడానికి బొప్పాయి బాగా ఉపయోగపడుతుంది. బొప్పాయి ఫేస్‌ప్యాక్ చర్మాన్ని శుభ్రపరుస్తుంది. మొటిమలను తగ్గిస్తుంది. వయసు పైబడటం వల్ల వచ్చే ఛాయలను దూరం చేస్తుంది. ముడతలుతగ్గిపోతాయి. ముఖంలో తాజాదనం వస్తుంది. బొప్పాయిలో ఉండే ఎంజైమ్ జుట్టు కుదుళ్లను బలహీనం చేస్తుంది. ఫలితంగా అవాంఛిత రోమాలు తగ్గిపోతాయి. బొప్పాయిలో ఉన్న ఆల్ఫా హైడ్రాక్సిల్ యాసిడ్స్ వయసు పైబడటం వల్ల వచ్చే లక్షణాలను అడ్డుకుంటాయి. కళ్ల కింద ముడతలు దూరమవుతాయి. ఇందులో ఉండే విటమిన్ ఇ, సి చర్మానికి పునరుజ్జీవాన్నిస్తుంది. బొప్పాయిలో సహజసిద్ధమైన బ్లీచింగ్ గుణాలు చర్మాన్ని కాంతివంతంగా చేస్తాయి.

ఫేస్ ప్యాక్ తయారీ ఇలా...అరకప్పు బొప్పాయి ముక్కలను తీసుకుని గుజ్జుగా చేసి ఒక టేబుల్‌స్పూన్ పాలు, తేను కలిపి పేస్టులా చేసుకోవాలి. ఈ ప్యాక్‌ను ముఖానికి, మెడకు రాసుకుని ఇరవై నిమిషాల తరువాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. వారంలో రెండు సార్లు ఈ ఫేస్‌ప్యాక్ ఉపయోగిస్తే మంచి ఫలితాలు లభిస్తాయి. మొటిమల సమస్య ఉన్న వారు బొప్పాయి, తేనె, పాలతో పాటు కొద్దిగా నిమ్మరసం, గంధం కలిపి ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. బొప్పాయి పేస్టులో కోడిగుడ్డు తెల్లసొన కలిపి అప్లై చేసుకుంటే చర్మం బిగుతుగా మారుతుంది. ఆయిల్ స్కిన్ ఉన్న వారైతే బొప్పాయి ముక్కలతో పాటు కొన్ని ఆరెంజ్ ముక్కలు వేసి పేస్టులా చేసి ముఖానికి పట్టించాలి.

## ఫాస్టింగ్ మిస్టేక్స్

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ చేస్తున్నా కొంతమంది బరువు తగ్గరు. ఇలా జరగడానికి మనం అనుసరిస్తున్న ఫాస్టింగ్‌లో లోపాలు ఉండడమే కారణం. వాటిని సరిదిద్దుకుంటే ఫలితం కనిపిస్తుంది. పాల ఉత్పత్తులు: కొంత మందికి పాల ఉత్పత్తుల ఇంటాలరెన్స్ ఉంటుంది. దాంతో వాళ్ల శరీరాలు ఇన్‌ఫ్లమే షన్‌కు గురై, కార్టిసాల్ పెరిగి పోతుంది. ఇది అధిక బరువు తగ్గడానికి అవరోధంగా మారుతుంది. ఈ ఇబ్బంది తొలగాలంటే ఫాస్టింగ్‌లో పాల ఉత్పత్తులను కూడా చేర్చి, కనీసం నెల రోజుల పాటు వాటి జోలికి వెళ్లకుండా ఉండాలి. ఆ నెల రోజుల్లో బరువు తగ్గుతున్నట్టు గమనిస్తే, అదే తరహా ఫాస్టింగ్‌ను కొనసాగించాలి.

మధ్యలోనే వదిలేయడం: తక్కువ క్యాలరీలతో రోజంతా గడపవలసి ఉంటుంది కాబట్టి ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ ఎక్కువ రోజులు కొనసాగించడం ఎవరికైనా కష్టమే! అయితే ఉపవాసం వల్ల చీకాకు, కోపం పెరుగుతున్నా, నీరసం ఆవరిస్తున్నా వారం రోజుల్లోనే ఉపవాసానికి స్వస్తి చెప్పేయాలి అనిపిస్తుంది.



## డ్రై ఫ్రూట్ పనీర్ పరోటా



కావలసినవి: గోధుమ పిండి – మూడు కప్పులు, నెయ్యి – రెండు టేబుల్‌స్పూన్లు, బాదం పలుకులు – అరకప్పు, జీడిపప్పు – అరకప్పు, పనీర్ – అరకప్పు, ఎండుద్రాక్ష – పావుకప్పు, బెల్లం – పావు కప్పు, వాము – ఒక టీస్పూన్, యాలకుల పొడి – ఒక టీస్పూన్, దాల్చినచెక్క పొడి – ఒక టీస్పూన్, ఉప్పు – తగినంత.

తయారీ విధానం: బాదం, జీడిపప్పు పలుకులను పొడి చేసుకోవాలి. పనీర్‌ను చిన్నచిన్న ముక్కలుగా చేసుకోవాలి. ఒక బౌల్‌లోకి వాటిని తీసుకుని అందులో ఎండుద్రాక్ష, బెల్లం, వాము, యాలకుల పొడి, దాల్చిన చెక్క పొడి వేసి కలుపుకోవాలి. మరొక బౌల్‌లో రెండు కప్పుల గోధుమపిండి తీసుకుని కొద్దిగా ఉప్పు వేసి, కొద్దిగా నీళ్లు పోసి మెత్తటి మిశ్రమంలా కలుపుకోవాలి. ఇప్పుడు పరోటాలు చేసుకోవడానికి మిశ్రమాన్ని చిన్న చిన్న భాగాలుగా చేసుకోవాలి. ఒక్కో భాగాన్ని పొడి పిండిలో అద్దుతూ పరోటా చేసుకోవాలి. దాని మధ్యలో ఒక చెంచా డ్రై ఫ్రూట్ పనీర్ మిశ్రమాన్ని పెట్టాలి. తరువాత పరోటా చివరలు దగ్గరకు ఒత్తాలి. చపాతీ కర్రతో మళ్లీ పరోటా తయారుచేసుకోవాలి. వీటిని పాన్‌పై నెయ్యి వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. వేడి వేడిగా తింటే ఇవి చాలా రుచిగా ఉంటాయి.

## పచ్చి బొప్పాయి రొట్టె

కావలసిన పదార్థాలు: వరి పిండి– రెండు కప్పులు, రవ్వ – పావు కప్పు, పచ్చి బొప్పాయి తురుము– కప్పు, ఉల్లి ముక్కలు– అర కప్పు, క్యారెట్ తురుము– అర కప్పు, పచ్చి మిర్చి ముక్కలు– స్పూను, కరివేపాకు– రెండు రెబ్బలు, కొత్తిమీర తరుగు– రెండు స్పూన్లు, అల్లం పేస్టు– అర స్పూను, జీలకర్ర– స్పూను, ఉప్పు, నీళ్లు, నూనె– తగినంత.

తయారుచేసే విధానం: ఓ వెడల్పాటి గిన్నెలో వరి పిండి, రవ్వ, పచ్చి బొప్పాయి తురుము, ఉల్లి, క్యారెట్, మిర్చి, కరివేపాకు, కొత్తిమీర, అల్లం పేస్టు, జీలకర్ర, ఉప్పును వేసి బాగా కలపాలి. నీటిని చేర్చి ముద్దలా కలుపుకోవాలి. కాస్త పిండిని తీసుకుని రొట్టెలా పెనానికి మొత్తం అద్దాలి. పైన, అంచుల్లో కాస్త నూనెను వేయాలి. అలాగే కాలిస్తే పచ్చి బొప్పాయి రొట్టె సిద్ధం. మిగతా మొత్తం పిండిని ఇలాగే రొట్టెలుగా కాల్చాలి.

# ఓం అంతర్యామి

## ఇలా అయితే జన్మ వృథా!



మానవ జన్మ ఎత్తిన తరువాత ఏకాగ్రత అలవాటు కాకపోతే ఆ జన్మ అంతా వృథా. గురువులు, ఉపాధ్యాయులు రాగద్వేషాలకు అతీతంగా ఉండాలి. ఆ ఏకాగ్రత లేకపోతే జన్మ మొత్తం వృథా అయినట్టే! 'విజ్ఞులైన వారి కోసం ఈ మాట చెబుతున్నా! విద్యార్థుల కోసం కాదు' అని అంటున్నాడు భర్తృహరి సుభాషితాలను తెలుగులో అందించిన ఏనుగు లక్ష్మణకవి. కొందరు జీవితాన్ని ఏ రకంగా వ్యర్థం చేసుకుంటారో ఈ పద్యం ద్వారా వివరించాడు కవి.

చెలువౌ రత్నఘటంబునం దతడు సుశ్రీఖండఖండంబులం/ దిలపిణ్యాకము వండె నారుగల కర్థిన్ సప్తపర్ణావృతుల్ / నిలిపెన్ జిల్లెడు దూదికై పుడమి దున్నెన్ బైడినాగేళ్ళ ని / మ్ముల గర్మక్షితి బుట్టి యెవ్వడు దవంబుల్ సేయడప్రాజ్ఞతన్!మానవజన్మ ఎత్తడమే దుర్లభం. అందునా భారతీయుడివై పుట్టడం మరింత దుర్లభం. ఎందుకంటే మనదొక్కటే కర్మభూమి. మానవజన్మ సార్థకత తెలుసుకోవాలంటే భారతీయుడై పుట్టాలి. మానవ జన్మ ఎత్తి, యోగ మార్గంలో ప్రయాణం చేయలేకపోతే, కేవలం సంపాదనలు, సినిమాలు అని తిరుగుతూ ఉంటే ఏమై పోతుందో తెలుసా? ఈ పద్యం అర్థం చూద్దాం. దేవతలు ఒక భక్తుడికి మెచ్చి రత్నాలు పొదిగిన బంగారు పాత్రను బహుమతిగా ఇచ్చారు. పొయ్యిలో మంట కోసం మంచి గంధం చెక్కలు ఇచ్చారు. ఆ భక్తుడు ఏం వండాడో తెలుసా? "తిలపిణ్యాకము".. తెలగపిండి వండాడట. అదృష్టం అందలం ఎక్కిస్తే, బుద్ధి బురదలోకి లాగింది అంటారు కదా! అది ఇక్కడ సరిపోతుంది. పంట చేనులో పశువులు పడి మేయకుండా ఉండడం కోసం కంచె వేస్తారు. మరి ఇక్కడ మళ్లీ ఏం చేశాడో తెలుసా? జావ కాచుకునే ఆళ్ల విత్తనాలు నాటి, రక్షణ కోసం ఏడు ఆకుల అరటి చెట్లు కంచెగా నాటించాడట. ఆళ్ల గింజలు కాపాడటానికి అరటి మొక్కలు నాటడమేంటి? ఇదో అజ్ఞానం. 'పోనీ ఈసారైనా బాగుపడతాడు' అని దేవతలు ఎకరం భూమి, దున్నుకోవడానికి బంగారు నాగళ్ళు ఇచ్చారట. మరి దున్ని ఏం పండించాడట? జిల్లేడు చెట్లు పండిచాడట! సాధనాలు అన్నీ ఉన్నా, గొప్ప గొప్ప ఇళ్లల్లో జన్మించినా జీవితాన్ని నాశనం చేసుకుంటుంటారు కొంతమంది. ఈ మూరు?ల మాదిరిగానే చాలామంది తమ పనులు సక్రమంగా పూర్తి చేయడం లేదు. ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదు. జన్మ వృథా చేసుకోవడం కాకుంటే ఇది మరేమిటి?

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# బౌద్ధమత ప్రతినిధులతో అమరావతిలో పర్యటించిన ఎమ్మెల్యే





అమరావతి పలనాడు జ్యోతి భౌద్ధ మత ప్రతినిధులతో కలిసి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్అమరావతిలోపర్యటించారు. బుద్ధుని విగ్రహం,మ్యూజియాన్ని జపాన్ కు చెందిన బౌద్ధ మత ప్రతినిధులు మంగళవారం సందర్శించారు .అమరావతిలోని బుద్ధుని విగ్రహం, మ్యూజియం అభివృద్ధిపైబౌద్ధమతప్రతినిధులతో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చర్చించారు. శాంతికి ప్రతి రూపమైన బౌద్ధ ధర్మం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అవసరమైన సహకారాన్ని అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డానియల్ ఎంపీడీవో పార్వతి టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం: మద్దిరాల గంగాధర్




అమరావతి పలనాడు జ్యోతి గ్రామ పంచాయతీ కార్యాలయం రామలింగేశ్వర స్వామి శివాలయం ఆవరణము నందు అమరావతి మండల నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ పాల్గొన్నారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయీబ్రాహ్మణ మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా సెలూన్ షాపులు ఉన్న ప్రతి ఒక్క నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వడం హర్షణీయమన్నారు. నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కి 150 కోట్లు నిధులు కేటాయించారు. ఆదరణ పథకం క్రింద కేటాయించిన 1000కోట్ల బడ్జెట్లో నాయిబ్రాహ్మణులకు వృత్తిపరమైన పనిముట్లు అందించడం జరుగుతుందని అన్నారు. నాయిబ్రాహ్మణ సామజిక వర్గానికి చెందిన వారిని ప్రతీ దేవాలయ ట్రస్ట్ బోర్డులో సభ్యులుగా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. నాయిబ్రాహ్మణుల మ్యానిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం, మన అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తారని అన్నారు. కావున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కి, తెలుగుదేశం పార్టీ యువనాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయులు, భాష్యం ప్రవీణ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో నాదెండ్ల నాగమల్లేశ్వరరావు తుళ్లూరి కోటేశ్వరరావు చింతపల్లి శివప్రసాద్ చాముండేశ్వరి మంగళగిరి వెంకటేశ్వర్లు రఘురామయ్య హనుమంతరావు నాగరాజు సాంబశివరావు వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు సుబ్బారావు పెద్ద కేశవులు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

# అవిశ్వాస లేఖాస్త్రం.. అసమ్మతికి ఆజ్యం..!





అనంతపురం :పలనాడు జ్యోతి: అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్‌పై అవిశ్వాస లేఖాస్త్రం అంశం ఆ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇందుకు ప్రయత్నించిన వారిపై సస్పెన్షన్ వేటు వేసేందుకు రంగం సిద్ధమవగా ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో దానిని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆ పార్టీలో చర్చసాగుతోంది. అసమ్మతి కార్పొరేటర్ల లేఖాస్త్రం బెడిసి కొట్టడంతో వారు అధిష్టానం వద్దకు రెండు రోజుల క్రితం వెళ్లారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నందున మేయర్‌ను మార్చే ఎలాంటి పనులూ చేయొద్దంటూ అధిష్టానం గట్టిగానే వారికి చెప్పింది. అదే సమయంలో అసమ్మతి కార్పొరేటర్లు అధికార టిడిపి ముఖ్యనేత అనుచరుడితో నగరంలోని ఒక ముఖ్య వైసీపీ నేత ఇంట్లో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని వైసిపి ముఖ్యనేత అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఇద్దరు అసమ్మతి కార్పొరేటర్లు టిడిపి నేతతో చర్చలు జరపటానికి సహకరించిన వైసిపి నేతపై సస్పెన్షన్ వేటు వేసేలా అధిష్టానాన్ని ఆయన కోరారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వైసిపి ఈ నిర్ణయాన్ని వెలువరించేందుకు అచితూచీ అడుగులు వేస్తోంది. అసమ్మతి కార్పొరేటర్లను వైసిపి జిల్లా ఇన్‌ఛార్జి సతీష్ రెడ్డితో సంప్రదించాలని సూచించిన అధిష్టానం సస్పెన్షన్ వేటును తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో అవిశ్వాస లేఖాస్త్రంపై సంతకాలు చేసిన వారిని దారిలో తెచ్చుకోవటానికి స్థాయిని బట్టి రూ.లక్ష నుంచి మూడు లక్షల రూపాయల వరకు డబ్బులు ఇచ్చే ప్రయత్నాలు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ డబ్బుల వ్యవహారం కాస్తా బయటకు రావడంతో ఆ పార్టీలోని మిగితా కార్పొరేటర్లు కూడా తమకూ డబ్బులు ఇవ్వాలనే డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నట్లు గుసగుసలు విన్పిస్తున్నాయి. ఈ పరిణామం వైసిపికి కొత్త తలనొప్పులను తెస్తోంది. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ పీఠాన్ని ఆసరాగా చేసుకుని పావులు కదుపుతున్న ముఖ్య నేత ఆటు అసమ్మతి కార్పొరేటర్లతో పాటు మరో వైసీపీ నేతపై సస్పెన్షన్ వేటు వేయించి తన పట్టును నిలుపుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. మేయర్‌పై అవిశ్వాస లేఖాస్త్రంతో మొదలైన ఈ వ్యవహారాన్ని రచ్చ కానీయకుండా ఎలా సద్దుమణిగించాలన్న దానిపై వైసిపి దృష్టి సారించింది.

# ఫ్లైఓవర్ పైనుండి కిందికి పడిన బైక్ - ఇద్దరు విద్యార్థులు మృతి




తెలంగాణ :పలనాడు జ్యోతి: ఫ్లైఓవర్ పై నుండి బైక్ కిందికి పడటంతో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి చెందిన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు భద్రాద్రి కొత్తగూడెం దుమ్ముగూడెం ప్రగలపల్లి గ్రామానికి చెందిన బంటు రాజ్‌కుమార్ (20), పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనికి చెందిన అటికెటి సిద్దార్థ (21) ఓయూ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజినీరింగ్ చదువుతున్నారు. ఆదివారం రాత్రి ఓయూ హాస్టల్ నుంచి బైక్‌పై విద్యానగర్‌కు వెళుతుండగా అడిక్‌మెట్ ఫ్లైఓవర్‌పై వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి కిందపడిపోయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.

# టాప్ చెయిర్ కోసమైతే ఇలా కష్టమే..!



అందం అభినయం ఉన్నా కూడా లక్ కలిసి రాని కొందరు హీరోయిన్స్ కెరీర్ లో వెనకబడుతుంటారు. అందం అభినయం ఉన్నా కూడా లక్ కలిసి రాని కొందరు హీరోయిన్స్ కెరీర్ లో వెనకబడుతుంటారు. కానీ అవన్నీ ఉన్నా కూడా సినిమాల సెలక్షన్ లో లేట్ చేస్తే ఆమెను కచ్చితంగా మాళవిక మోహనన్ అనాల్సిందే. సౌత్ లో ఇప్పటికే తన లుక్స్ తో ఆకట్టుకుంటున్న ఈ మలయాళ ముద్దుగుమ్మ క్రేజీ సినిమాలు చేస్తున్నా కూడా పెద్దగా అవకాశాలు రాబట్టుకోవట్లేదు. ఐతే ఛాన్సులు వస్తున్నా అమ్మడు చేయట్లేదా లేదా నిజంగానే అవకాశాలు రావట్లేదా అన్నది తెలియదు కానీ మాళవిక తన రేంజ్ పెంచుకోలేకపోతుంది. నితిన్ 'రాబిన్ హుడ్' సెన్సార్ టాక్.. ఇది మ్యాటర్! ప్రస్తుతం సౌత్ హీరోయిన్స్ కి మంచి డిమాండ్ ఏర్పడింది. ఇక్కడ ఉన్న వారినే బాలీవుడ్ లో కూడా తీసుకుంటున్నారు. ఐతే ఈ టైం లో మాళవిక మోహనన్ ఎందుకో వెనక పడింది. అందంతో పాటు అభినయం కూడా మెప్పించేలా ఉన్నా మాళవిక తన రేంజ్ సినిమాలు మాత్రం చేయలేకపోతుంది. 2019 నుంచి ఈ ఆరేళ్లలో కేవలం ఆరు సినిమాలు మాత్రమే చేసింది మాళవిక. ప్రస్తుతం అమ్మడు రెబల్ స్టార్ ప్రభాస్ తో రాజా సాబ్ సినిమా చేస్తుంది. ఈ సినిమా కోసం రెండేళ్లుగా కష్టపడుతుంది అమ్మడు. ఐతే రాజా సాబ్ ఛాన్స్ అందుకున్న తర్వాత తెలుగులో మరికొన్ని ఛాన్స్ లు వచ్చాయని టాక్. ఐతే వాటిని ఎందుకో మాళవిక చేయనని అనేసిందట. ఐతే ప్రతి హీరోయిన్ తమ కెరీర్ లో టాప్ లోకి వెళ్లాలని అనుకుంటారు. మాళవికకు ఆ ఆలోచనలు ఉన్నా.. అమ్మడి టాలెంట్ కి ఆ స్కోప్ ఉన్నా కూడా ఎందుకో బజ్ క్రియేట్ చేయలేకపోతుంది. రాజా సాబ్ తో పాటుగా మాళవిక కార్తితో సర్దార్ 2 సినిమాలో కూడా నటిస్తుంది మాళవిక. తమిళంలో వరుస సినిమాలు చేస్తూ వస్తున్న అమ్మడు తెలుగులో మాత్రం ఆఫ్టర్ రాజా సాబ్ అనే చెబుతుందట. పర్ఫెక్ట్ స్టార్ మెటీరియల్ అయిన మాళవిక ఇలా ఎందుకు చేస్తుంది అన్నది ఎవరికీ తెలియదు కానీ ఆమె ఫాలోవర్స్ మాత్రం మాళవిక స్టార్ క్రేజ్ వస్తే ఎంజాయ్ చేసేలా ఉన్నారు. తమిళ్ లో పేట, మాస్టర్, మారన్, తంగళాన్ సినిమాలు చేసిన మాళవిక అక్కడ ఒక మోస్తారు క్రేజ్ తెచ్చుకోగా రాజా సాబ్ హిట్ పడితే మాత్రం అమ్మడికి మంచి క్రేజ్ వచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.


# నితిన్ 'రాబిన్ హుడ్' సెన్సార్ టాక్.. ఇది మ్యాటర్!




యూత్‌ఫుల్ మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న 'రాబిన్ హుడ్' మూవీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయిపోయింది. యూత్‌ఫుల్ మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న 'రాబిన్ హుడ్' మూవీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయిపోయింది. నితిన్, శ్రీలీల జంటగా తెరకెక్కిన ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహించాడు. 'భీష్మ' సినిమా తర్వాత వీరి కాంబినేషన్‌లో వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా ట్రైలర్, టీజర్, సాంగ్స్ అన్నీ సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడంతో ఈ సినిమా మీద హై బజ్ క్రియేట్ అయింది. ప్రమోషన్స్ పరంగా ఈసారి మూవీ టీమ్ కొత్త స్ట్రాటజీ ఎంచుకుంది. అంతర్జాతీయ క్రికెటర్ డేవిడ్ వార్నర్‌ను సినిమాలో గెస్ట్ రోల్‌లో చూపిస్తూ, ఓ ప్రత్యేక లుక్, చిన్న క్లిప్ ద్వారా సినిమాకు ఫుల్ అటెన్షన్ తెచ్చారు. ట్రైలర్ రిలీజ్ సమయంలోనూ వార్నర్ హాజరై సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఇదే అంశాన్ని క్యాష్ చేసుకునేలా ప్రమోషన్ ప్లాన్ చేశారు. క్రికెట్ ఫ్యాన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకునేలా ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా, తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాదు, ఈ సినిమా రన్ టైమ్ రెండు గంటల 36 నిమిషాలు ఉండగా, కమర్షియల్ ఎంటర్టైనర్‌కు ఇది బాగా సరిపోతుందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సార్ టాక్ ప్రకారం ఫస్ట్ హాఫ్ లో హై వోల్టేజ్ సీన్స్ తో, కామెడీ ప్రధానంగా ఉండగా, రెండో భాగంలో టర్నింగ్ పాయింట్స్, ట్విస్ట్‌లు ప్రేక్షకులను బాగా ఎంగేజ్ చేస్తాయని తెలుస్తోంది. నితిన్, వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్‌ల మధ్య వచ్చే కామెడీ ఎపిసోడ్‌లు ఆడియన్స్‌ని థియేటర్‌లో ఓ పక్క నవ్విస్తూ మరో పక్క మాస్ ఫీల్ ఇస్తాయని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉండనుందని ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. నితిన్ క్యారెక్టర్‌లో వేరియేషన్స్, గెటప్స్, ఎమోషన్స్, యాక్షన్, కామెడీ అన్నీ సమపాళ్లలో ఉండటంతో ఓ పక్క కమర్షియల్ సటిస్ఫాక్షన్, మరోపక్క ఫ్రెష్‌నెస్ ఉంటుందని అంటున్నారు. ఇక డేవిడ్ వార్నర్ ఎంట్రీ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అతను వచ్చే సన్నివేశం కాస్త అనూహ్యంగా ఉండి, ప్రేక్షకుల్లో అలర్ట్ క్రియేట్ చేసేలా ఉంటుందని టాక్. అలాగే శ్రీలీల ఈ సినిమాలో చేసిన పాత్ర, డాన్స్‌లు, కామెడీ టైమింగ్ మరోసారి ఆమె టాలెంట్‌ను హైలైట్ చేస్తాయని సమాచారం. జివి ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకి మరింత బలంగా నిలుస్తుందట. ఇప్పటికే విడుదలైన పాటలు యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌తో ట్రెండ్ అవుతున్నాయి. మొత్తంగా సెన్సార్ టాక్, ఇండస్ట్రీలో ఉన్న బజ్ ప్రకారం చూస్తే 'రాబిన్ హుడ్' సినిమా నితిన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచే అవకాశాలున్నాయన్న చర్చ బలంగా సాగుతోంది. మార్చి 28న థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమా ఓపెనింగ్స్ మొదలుకొని, వసూళ్ల వరకూ ఓ రికార్డు బ్రేకింగ్ రన్‌కి సిద్ధంగా ఉందని స్పష్టమవుతోంది.

# లెజెండ్ ఆఖరి సినిమా రిలీజ్ డేట్ ఇదే..!

దళపతి విజయ్ చివరి సినిమా అవ్వడంతో ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నారు. కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ చివరి సినిమా జన నాయగన్ ప్రస్తుతం సెట్స్ మీద ఉంది. ఈ సినిమాను హెచ్. వినోద్ డైరెక్ట్ చేస్తున్నారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే హీరోయిన్ గా నటించగా ప్రేమలు బ్యూటీ మమితా బైజు కూడా స్పెషల్ రోల్ లో నటిస్తుంది. దళపతి విజయ్ చివరి సినిమా అవ్వడంతో ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఇక లేటెస్ట్ గా ఈ సినిమా రిలీజ్ డేట్ ని ఎనౌన్స్ చేశారు మేకర్స్. దళపతి విజయ్ చివరి సినిమా జన నాయగన్ ను 2026 జనవరి 9న రిలీజ్ ఫిక్స్ చేశారు. దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ వచ్చింది. వచ్చే సంక్రాంతికి విజయ్ సినిమా వస్తుంది. పొంగల్ రేసులో దళపతి మూవీ వచ్చేందుకు సిద్ధమైంది దళపతి విజయ్ ఎన్నో సినిమాలు సంక్రాంతికి వచ్చి సూపర్ హిట్లు కొట్టాయి. ఐతే కెరీర్ లో చివరి సినిమాను కూడా పొంగల్ కి తీసుకొస్తున్నారు. లెజెండ్ దళపతి చివరి సినిమా కాబట్టి కె.వి.ఎన్ ప్రొడక్షన్ ఈ సినిమాను దళపతి ఫ్యాన్స్ కి ఫుల్ ట్రీట్ ఇచ్చేలా చేస్తున్నారు. సినిమా బడ్జెట్ విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గట్లేదని తెలుస్తుంది. డైరెక్టర్ వినోద్ కూడా విజయ్ ఆఖరి సినిమా కాబట్టి ఈ సినిమా కొన్నేళ్ల పాటు ఫ్యాన్స్ కి గుర్తుండిపోయేలా చేసేందుకు కృషి చేస్తున్నాడు. దళపతి ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై హ్యూజ్ ఎక్స్ పెక్టేషన్స్ తో ఉన్నారు.




# హీరామండి బ్యూటీ స్టన్నింగ్ లుక్



వైరల్ బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఇటీవల ఛాలెంజింగ్ పాత్రల్లో అవకాశాలు అందుకుంటోంది. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన 'హీరామండి' వెబ్ సిరీస్‌తో సంజీదా షేక్ పేరు మార్మోగింది. ఈ బ్యూటీ అద్భుతమైన అభినయం, హావభావాల గురించి యువతరంలో చర్చ సాగింది. వేశ్య పాత్రలో సంజీదా అభినయానికి వందశాతం మార్కులు వేసారు. బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఇటీవల ఛాలెంజింగ్ పాత్రల్లో అవకాశాలు అందుకుంటోంది. ఇంతకుముందు హృతిక్ లోను ఈ భామ నటించింది. తైష్ (2020), కాళీ ఖుహీ (2020) లాంటి చిత్రాల్లోను నటించింది. ఇది మ్యాటర్! మరోవైపు సంజీదా వరుస ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత ఫ్యాబ్ లుక్ మ్యాగజైన్ కవర్ పేజీపై తాజాగా ఈ బ్యూటీ అదిరిపోయే ఫోజులిచ్చింది. సంజీదా బోల్డ్ గా తన అందాలను ఎలివేట్ చేసింది. పర్పుల్ కలర్ డిజైనర్ ఫ్రాక్ ని ధరించిన సంజీదా.. కిల్లర్ లుక్‌తో కట్టి పడేస్తోంది. ఈ గౌన్ థై స్లిట్ ఎలివేషన్ తన ఆకర్షణను పెంచింది. ఇక తన మెడలో ఉన్న ఆ డిజైనర్ చైన్ అంతే ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని ఇంటర్నెట్ లో జోరుగా వైరల్ చేస్తున్నారు. శిష్యుడిని గురూజీ అంత భయపెట్టేస్తే ఎలా! 2024లో హీరామండితో గుర్తింపు పొందాక, 2025లో తన కెరీర్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే ఉత్సాహంతో కనిపిస్తోంది.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)